RNI No: TGTEL/25/A2649


VOICE OF PRAJALU

# వాయిస్ ఆఫ్ ప్రజలు

ప్రజల గొంతుక - నిజం కోసం..

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMABAD ADILABAD

హైదరాబాద్ | ఆదివారం, జూలై 26, 2026 | తెలుగు దినపత్రిక | సంపుటి:1 | సంచిక : 89 | పేజీలు: 8 | వెల : రూ.1



రేపటి నుంచి హైదరాబాద్‌కు వర్ష సూచన.. పలు జిల్లాలకు భారీ హెచ్చరిక

## యువత ఆకాంక్షలను గౌరవిస్తున్నా

### ::: కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్




న్యూఢిల్లీ : నీట్ పరీక్షా పత్రాల లీకేజిపై కొద్దిరోజులకుగా జరుగుతున్న అందోళనలో ప్రధాన డిమాండ్ కు జవాబుగా కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ శనివారం రాజీనామా చేసారు. పది 10 రోజులుగా జరుగుతున్న పరిణామాలు బాధించాయి. నేను వ్యక్తిగత భేషజాలకు పోవడం లేదు . యువత భవిష్యత్ కోసమే రాజీనామా చేశానని అన్నారు. దేశ విద్రోహ శక్తులకు అవకాశం ఇవ్వకూడదు. యువశక్తే.. ఈ దేశ అసలైన శక్తి. యువత చదువు కోసమే సమయం కేటాయించాలని అన్నారు. భారత ప్రజాస్వామ్య శక్తిపై నాకు ఎప్పుడూ అచంచల విశ్వాసం ఉంది. దేశ యువత ఆశయాలు, కలలు, ఆకాంక్షల పట్ల నాకు అపార గౌరవం ఉంది. యువత కేవలం దేశ భవిష్యత్తు మాత్రమే కాదు... వికసిత భారత నిర్మాణానికి వారే ప్రధాన శిల్పులు. గత 10 రోజులుగా జరిగిన పరిణామాలను చూసి నా మనసు తీవ్రంగా కలత చెందింది. ఇది నా వ్యక్తిగత ప్రతిష్ఠకు సంబంధించిన విషయం కాదని అన్నారు.జంతర్-మంతర్తో పాటు దేశవ్యాప్తంగా ఏర్పడిన పరిస్థితులను దేశ వ్యతిరేక శక్తులు తమ ప్రయోజనాలకు వినియోగించుకోకుండా చూడాలి. దేశ ఐక్యత దెబ్బతినకూడదు. దేశంలోని ఒక్క విద్యార్థి భవిష్యత్తు కూడా న్యాయపరమైన చిక్కుల్లో పడకూడదు. ఈ అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుని నా రాజీనామా పత్రాన్ని ప్రధానమంత్రి కి పంపించాను. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మార్గదర్శనం, నాపై ఉంచిన విశ్వాసం, నిరంతర సహకారానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. నా సహచర మంత్రులు, మంత్రిత్వ శాఖ అధికారులు, సిబ్బంది, నాతో కలిసి పనిచేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. దేశసేవ నా జీవితంలో అత్యున్నత ప్రాధాన్యం. దానికి నేను ఎప్పటికీ అంకితభావంతో ఉంటాను. శ్రీ జగన్నాథ స్వామి ఆశీస్సులతో భారతమాతకు, ఒడిశా ప్రజలకు, దేశ యువత ఆకాంక్షల సాధనకు భవిష్యత్తులోనూ నా వంతు సేవలను అందిస్తూనే ఉంటానని అయన తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు.

## తెలంగాణలో ట్రాఫిక్..రోడ్డు భద్రత బ్యూరో ఏర్పాటు : సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్ : రాష్ట్రంలో ట్రాఫిక్ నిర్వహణ, రోడ్డు భద్రత పర్యవేక్షణ కోసం ప్రత్యేకంగా ఒక బ్యూరోను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రవాణా వ్యవస్థను సమగ్రంగా అధ్యయనం చేసి ట్రాఫిక్ నిర్వహణ, రోడ్డు భద్రత పర్యవేక్షణ కోసం ఏర్పాటు చేసే బ్యూరోకు సంస్థాగత నిర్మాణం ఉండాలని చెప్పారు. ముఖ్యమంత్రి తెలంగాణ ట్రాఫిక్ నిర్వహణ, రోడ్డు భద్రతపై ఎంసీఆర్ హెచ్ఆర్డీలోని బోధి పెవిలియన్‌లో ఉన్నతాధికారులతో సమీక్షించారు. ప్రతీ 2 లేదా 3 నెలలకోసారి ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించాలని ఈ సందర్భంగా అధికారులకు చెప్పారు. ట్రాఫిక్ వ్యవస్థలో నిబంధనలకన్నా క్రమబద్ధీకరణపై ఎక్కువ దృష్టి సారించాలని, వాతావరణంలో వచ్చే మార్పులు, కార్యాలయాల పనివేళలు, రద్దీ సమయాలు, స్థానిక సంస్కృతిని దృష్టిలో పెట్టుకుని ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. కొత్తగా మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడానికి ముందే ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు అవసరమైన అధ్యయనం జరగాలని చెప్పారు. ఔటర్ రింగ్ రోడ్డుపై ప్రమాదాలు జరగకుండా నియంత్రణ చర్యలు పటిష్టం చేయాలని, ఓఆర్ఆర్ పై ఇష్టానుసారంగా వాహనాలు నిలపకుండా నిరంతరం పర్యవేక్షణ జరగాలని ఆదేశించారు. హైదరాబాద్ నగరంలో స్మార్ట్ సిగ్నలింగ్ విధానంపై సమగ్రంగా అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. సిగ్నల్ ఫ్రీ వ్యవస్థను తీసుకురావడానికి అవసరమైన చోట అండర్‌పాస్‌లు, ఎలివేటెడ్ కారిడార్‌లను నిర్మించాల్సిన అవసరం ఉందని, సాధ్యమైనంత వరకు సిగ్నళ్ల వద్ద ట్రాఫిక్ నిలిచిపోకుండా వాహనాల రాకపోకలు నిరంతరాయంగా కొనసాగేలా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారులు పి.సుదర్శన్ రెడ్డి,కె.రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు,డీజీపీ సీవీ ఆనంద్ తో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### విద్యార్థుల ఐక్యతను చూసి గర్విస్తున్నాను: రాహుల్ గాంధీ



- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై స్పందించిన లోక్‌సభలో ప్రతిపక్ష నేత
- ప్రతి విద్యార్థికి, యువకుడికి అభినందనలు తెలిపిన రాహుల్
- ప్రధాన డిమాండ్లు ఇంకా నెరవేరలేదన్న కాంగ్రెస్ అగ్రనేత
- మోదీ వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్


### హైడ్రా కమిషనర్‌పై హైకోర్టు తీవ్ర ఆగ్రహం.. క్షమాపణ చెప్పాల్సిందేనని ఆదేశం

- హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌పై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం
- పదేపదే ధిక్కరణ పిటిషన్లు ద వచ్చినా తీరు మారలేదని వ్యాఖ్య
- క్షమాపణ చెప్పి, భూవివాదంలో తలదూర్చబోమని హామీ ఇవ్వాలని ఆదేశం
- ఏజీ కోరడంతోనే కస్టడీకి ఆదేశించలేదని ఘాటు వ్యాఖ్యలు
- విచారణను జులై 27వ తేదీకి వాయిదా వేసిన న్యాయస్థానం




### రేపటి నుంచి హైదరాబాద్‌కు వర్ష సూచన.. పలు జిల్లాలకు భారీ హెచ్చరిక

- హైదరాబాద్‌లో జులై 26 నుంచి 31 వరకు వర్షాలు
- నగరంలో మోస్తరు వర్షపాతం నమోదయ్యే అవకాశం
- ఉత్తర, పశ్చిమ, తూర్పు తెలంగాణ జిల్లాలకు భారీ వర్ష సూచన
- రాష్ట్రవ్యాప్తంగా నైరుతి రుతుపవనాల ప్రభావం



## గ్రామీణ రవాణా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం

### త్వరలో హ్యామ్ రహదారుల పనులు ప్రారంభం: మంత్రి సీతక్క

### సచివాలయంలో హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (HAM) రోడ్ల పురోగతిపై ఉన్నతస్థాయి సమీక్ష



హైదరాబాద్, జూలై 25 (వాయిస్ టుడే):లి రాష్ట్రంలో గ్రామీణ రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (నూవీ) ద్వారా భారీ స్థాయిలో గ్రామీణ రహదారుల నిర్మాణాన్ని చేపడుతోందని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి లిడా. దనసరి అనసూయ సీతక్కలి తెలిపారు. త్వరలోనే హ్యామ్ రహదారుల పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. శనివారం సచివాలయంలో పంచాయతీరాజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దానకిషోర్, ఇంజినీర్-ఇన్-చీఫ్ జోగారెడ్డి, చీఫ్ ఇంజినీర్లు తదితర అధికారులతో కలిసి హ్యామ్ రోడ్ల నిర్మాణ పురోగతిపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో కూడా పట్టణాలకు ఏమాత్రం తీసిపోని నాణ్యమైన రహదారులను అందించాలనేది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని తెలిపారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో మొత్తం లి6,703 గ్రామాల్లో 18,472 కిలోమీటర్ల రహదారుల నిర్మాణంలి చేపడుతున్నట్లు వెల్లడించారు. మొదటి విడతలో లి2,678 గ్రామాల్లో 7,450 కిలోమీటర్ల మేర రోడ్ల విస్తరణ, పునర్నిర్మాణ పనులులి చేపడుతున్నామని తెలిపారు. వీటిలో సుమారు

(మిగతా 2వ పేజీలో)



## ఇందిరమ్మ టవర్స్‌పై సందేహాలకు ప్రత్యేక హెల్ప్‌లైన్

### 040-24603572ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి

- దరఖాస్తుకు ఆధార్ ఒక్కటే చాలు
- యూపీఐ ద్వారానే రూ.10 వేల ఈఎండీ చెల్లింపు
- ఇల్లు రాకపోతే అదే ఖాతాకు రీఫండ్

హైదరాబాద్, జూలై 25 (వాయిస్ టుడే):లి హైదరాబాద్ నగరంలోని పేద, దిగువ మధ్యతరగతి కుటుంబాలకు గౌరవప్రదమైన సొంతింటిని అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన లిఇందిరమ్మ టవర్స్‌లి పథకంపై ప్రజల్లో ఎలాంటి సందేహాలు, అపోహలు లేకుండా పూర్తి సమాచారం

(మిగతా 2వ పేజీలో)

## ఎర్రచందనం స్మగ్లర్లకు సహకరిస్తే ఎవరినీ ఉపేక్షించం: ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

### ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పాత్రపై లోతైన దర్యాప్తుకు ఆదేశం

### రూ.1.5 కోట్ల విలువైన 78 ఎర్రచందనం దుంగల స్వాధీనం



అమరావతి/కడప, జూలై 25 (వాయిస్ టుడే):లి ఎర్రచందనం అక్రమ రవాణా ముఠాలకు సహకరించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ ఒ పర్యావరణ శాఖ మంత్రి లిపవన్ కళ్యాణ్‌లి హెచ్చరించారు. ఎర్రచందనం స్మగ్లింగ్‌ను పూర్తిగా అరికట్టేందుకు మరింత కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. శనివారం కడప జిల్లా అవధూత కాశినాయన మండలం వరికుంట్ల గ్రామ సమీపంలోని జ్యోతి గుడి వద్ద రూ.1.5 కోట్ల విలువైన లి78 ఎర్రచందనం దుంగలనులి స్వాధీనం చేసుకున్న ఘటనపై ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక దళం అధికారులతో పవన్ కళ్యాణ్ సమీక్ష నిర్వహించారు. అధికారులు అందించిన వివరాల ప్రకారం, స్టేట్ ఇంటెలిజెన్స్ సమాచారం మేరకు నిర్వహించిన వాహన తనిఖీల్లో ఇంటి సామగ్రి ముసుగులో బొలెరో మ్యాక్స్ వాహనంలో ఎర్రచందనం దుంగలను అక్రమంగా తరలిస్తున్న లిహర్యానాకు చెందిన ఇద్దరు అంతర్రాష్ట్ర స్మగ్లర్లనులి అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.1.5 కోట్ల విలువైన 78 ఎర్రచందనం దుంగలను, వాహనాన్ని స్వాధీనం చేసుకుని లిసన్నీ, రమేష్‌లి అనే ఇద్దరిని అరెస్టు చేశారు. విచారణలో జ్యోతి ఫారెస్ట్ బీట్‌లో పనిచేస్తున్న లిబీట్ ఆఫీసర్ మల్లికార్జునుడులి స్మగ్లర్లకు సహకరించినట్లు గుర్తించి అతడిని కూడా అరెస్టు చేసినట్లు అధికారులు తెలిపారు. బెంగళూరు, హర్యానా, కోల్‌కతా ప్రాంతాలకు చెందిన మరికొందరు ప్రధాన సూత్రధారులను కూడా గుర్తించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ, లి'ఆపరేషన్ అరణ్య'లి ద్వారా ఎర్రచందనం అక్రమ రవాణాపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తానని తెలిపారు. స్మగ్లింగ్ ముఠాల వెనుక ఉన్న ప్రధాన నిందితులను గుర్తించి వెంటనే అరెస్టు చేయాలని ప్రత్యేక బృందాలకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పాత్రపై సమగ్ర దర్యాప్తు నిర్వహించి పూర్తి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధంలో ఎలాంటి నిర్లక్ష్యం లేదా అధికారుల ప్రమేయం బయటపడినా కఠిన చర్యలు తప్పవని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.







# మెగా బ్రదర్ నాగబాబు చేతుల మీదుగా ఘనంగా 'బెనాక గోల్డ్' వార్షికోత్సవ వేడుకలు

హైదరాబాద్ (వాయిస్ టుడే) : హైదరాబాద్‌లో బెనాక గోల్డ్ సంస్థ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంస్థకు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్న మెగా బ్రదర్ నాగబాబు ముఖ్య అతిథిగా హాజరై వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకుడు, హిందూ లీడర్, సామాజిక సేవకుడు లిలిభరత్ కుమార్ ఎస్.లిలితో పాటు బెనాక గోల్డ్ బృందాన్ని నాగబాబు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బెనాక గోల్డ్ వ్యవస్థాపకుడు భరత్ కుమార్ ఎస్. మాట్లాడుతూ.. "నాగబాబు గారు మా కుటుంబ సభ్యుడిలాంటి వారు. ఎప్పటికప్పుడు మాకు మార్గనిర్దేశం చేస్తూ అండగా నిలుస్తున్నారు. ఆయనలాంటి గొప్ప వ్యక్తి మద్దతు, మార్గదర్శకత్వం లభించడం మా అదృష్టంగా భావిస్తున్నాం. మా సంస్థపై ప్రజలు ఉంచిన నమ్మకంతోనే నేడు ఈ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్నాం. 'మీ బంగారాన్ని అమ్మకండి... భద్రపరుచుకోండి' అనే సందేశంతో ప్రజలకు ఉపయోగపడే సేవలను అందిస్తున్నాం" అని అన్నారు.

యంగ్ డైరెక్టర్ దీపక్ ఆవుల మాట్లాడుతూ.. "బెనాక గోల్డ్ ప్రకటన కోసం సరైన వ్యక్తి ఎవరు అనే విషయంపై ఆలోచించినప్పుడు మా అందరికీ ముందుగా గుర్తుకు వచ్చిన పేరు నాగబాబు గారిదే. ఆయన వ్యక్తిత్వం, ప్రజల్లో ఉన్న విశ్వసనీయత ఈ సంస్థకు ఎంతో బలాన్నిస్తాయని భావించాం. ఆయనతో కలిసి ఈ యాడ్‌ను రూపొందించడం ఆనందంగా ఉంది. ఆయన ద్వారా బెనాక గోల్డ్‌కు మరింత గుర్తింపు లభిస్తుందని విశ్వసిస్తున్నాం" అని తెలిపారు.

మెగా బ్రదర్ నాగబాబు మాట్లాడుతూ.. "బంగారం భారతీయ సంస్కృతి, సంప్రదాయాల్లో విడదీయరాని భాగం. మధ్యతరగతి, పేద కుటుంబాలు కూడా తమ శక్తి మేరకు కొంత బంగారం దాచుకోవాలని ప్రయత్నిస్తాయి. అవసరమైన సమయంలో అదే వారికి ఆర్థిక భరోసాగా నిలుస్తుంది. శుభకార్యాలు, అత్యవసర పరిస్థితుల్లో బంగారాన్ని తాకట్టు పెట్టి డబ్బులు తీసుకోవడం సాధారణమే. అయితే కొన్ని సందర్భాల్లో ఆ బంగారాన్ని తిరిగి విడిపించుకోలేని పరిస్థితులు ఏర్పడతాయి.

అలాంటి వారికి బెనాక గోల్డ్ సంస్థ మంచి ప్రత్యామ్నాయాన్ని అందిస్తోంది. తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి, అప్పటి మార్కెట్ విలువ ప్రకారం అంచనా వేసి, ఆ మొత్తాన్ని సులభమైన వాయిదాల పద్ధతిలో చెల్లించే అవకాశం కల్పిస్తోంది. ఈ కాన్సెప్ట్ గురించి భరత్ వివరించినప్పుడు పేద, మధ్యతరగతి ప్రజలకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని భావించాను. అందుకే ఈ సంస్థకు బ్రాండ్ అంబాసిడర్‌గా బాధ్యతలు స్వీకరించాను. బెనాక గోల్డ్ సంస్థ మరింత అభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, ఆహ్వానితులు, వ్యాపార భాగస్వాములు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వార్షికోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.



## నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే తన ప్రధాన లక్ష్యం, ప్రజలకు అవసరమైన ప్రతి విషయంలో అండగా నిలుస్తూ అందుబాటులో ఉంటా..

### బి.ఆర్.ఎస్.ఎల్.పి, విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద

కుత్బుల్లాపూర్ జులై 25(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పెట్‌బషీరాబాద్‌లోని తన క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ప్రజలను కలిసి వారి వినతులు, సమస్యలను స్వీకరించారు. నియోజకవర్గంలోని వివిధ డివిజన్ల నుంచి వచ్చిన ప్రజలు తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు, సంక్షేమ పథకాలు, రెవెన్యూ, విద్యుత్, విద్య, వైద్యం తదితర వ్యక్తిగత మరియు ప్రజా సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ప్రతి వినతిని ఓర్పుతో పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడం, వారి సమస్యలకు సత్వర పరిష్కారం చూపించడం తన బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన నాయకులు, సంక్షేమ సంఘాల నాయకులు సభ్యులు, అభిమానులు, స్థానికులు పాల్గొన్నారు.



## ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్) కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాన్ని సమర్పించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

కుత్బుల్లాపూర్ జులై 25(వాయిస్ టుడే ): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలు ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ ) కార్యక్రమాన్ని తమ హక్కుగా, బాధ్యతగా భావించి ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాల్గొనాలని బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పిలుపునిచ్చారు. పెట్‌బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా తన ఎన్యూమరేషన్ ఫారాన్ని పూర్తి చేసి సంబంధిత ఎన్నికల సిబ్బందికి సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఓటు ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని, ప్రతి అర్హత కలిగిన ఓటరు తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకొని ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేయాలని కోరారు. ప్రతి పౌరుడు తన కుటుంబ సభ్యులతో పాటు పొరుగువారు, స్నేహితులు, బంధువులను కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనేలా ప్రోత్సహించాలని, ఓటు విలువను అందరికీ తెలియజేస్తూ ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఎన్యూమరేషన్ ఫారాలను సకాలంలో సమర్పించి ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఓలు మహేశ్వరి, రాజ్‌కుమార్, బీఎల్ఏలు వినయ్, లావణ్య, ప్రసాద్ పాల్గొన్నారు.

## తార్నాకలో ఘనంగా వన మహోత్సవం




నాచారం (వాయిస్ టుడే): పర్యావరణ పరిరక్షణ, హరితాభివృద్ధి లక్ష్యంగా తారక సేవ సమాఖ్య ఆధ్వర్యంలో, హెచ్ఎండీఏ అర్బన్ ఫారెస్ట్రీ సహకారంతో తార్నాకలో వన మహోత్సవం--2026 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మర్రి కృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొని మొక్కలను స్వీకరించారు. హెచ్ఎండీఏ అర్బన్ ఫారెస్ట్రీ అసిస్టెంట్ డైరెక్టర్ దొనేపూడి చక్రపాణి, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వంశీకృష్ణ, సెక్షన్ ఆఫీసర్ సాగర్ సరీన్ ముఖ్య అతిథులుగా పాల్గొని మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించడం ద్వారా భావితరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించవచ్చని తెలిపారు. నమోదు చేసుకున్న కుటుంబాలకు మామిడి, ఉసిరి, మునగతో పాటు రెండు అలంకార మొక్కలు కలిపి మొత్తం ఐదు మొక్కలను ఉచితంగా పంపిణీ చేశారు. మహిళలు, యువత, వృద్ధులు ఉత్సాహంగా పాల్గొని మొక్కలను సంరక్షిస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో నల్లూరి శివరాం ప్రసాద్, తోటకూర చంద్రమౌళయ్య, వసుంధరా దేవి పాల్గొన్నారు. తారక సేవ సమాఖ్య వ్యవస్థాపక ట్రస్టీలు అడుసుమిల్లి చిట్టి వీరయ్య, మన్నె నాగమల్లేశ్వరి, కాట్రగడ్డ నరేంద్రబాబు ముఖ్య అతిథులను సత్కరించారు. ప్రతి ఇంటికీ ఐదు మొక్కలు -- పచ్చని భవిష్యత్తుకు మన వంతు బాధ్యత అనే సందేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని ట్రస్టీలు తెలిపారు. పర్యావరణ పరిరక్షణతో పాటు ఆరోగ్యం, విద్య, సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపడతామని పేర్కొన్నారు. కార్యక్రమం విజయవంతానికి సహకరించిన హెచ్ఎండీఏ అధికారులు, స్వచ్ఛంద సేవకులు, దాతలు, మీడియా ప్రతినిధులు, స్థానిక ప్రజలకు తారక సేవ సమాఖ్య కృతజ్ఞతలు తెలిపింది.

## తొలి ఏకాదశి సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావుకు వేదాశీర్వచనం



నాచారం (వాయిస్ టుడే): తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు శ్రీ లక్ష్మీ నరసింహాచార్యులు శనివారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు నివాసానికి వెళ్లి వేద మంత్రోచ్చారణల మధ్య ఆశీర్వదించారు. స్వామివారి తీర్థప్రసాదాలను అందజేసి, ఆయురారోగ్యాలు, ప్రజాసేవలో మరింత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్, బీజేపీ సీనియర్ నాయకులు వేణు యాదవ్, గద్ద యుగేందర్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సాయి సప్తాహ ఉత్సావాలు

నాచారం (వాయిస్ టుడే): శ్రీ సాయి వ్యాధి నివారణ ఆశ్రమంలో శ్రీ సాయి సప్తాహ వేడుకలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా శనివారం ఆశ్రమ ప్రాంగణంలో లక్ష్మీ నారాయణ కల్యాణం, శ్రీ సాయి పంచముఖ ఆంజనేయ సేవ కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ వేడుకలకు వందలాది సంఖ్యలో భక్తులు తరలివచ్చి సాయిబాబాను దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాల వితరణతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.



## పోలీసులకు ఉచిత వైద్య శిబిరం



నాచారం (వాయిస్ టుడే): శ్రీ ఆర్కే హాస్పిటల్, చావా ఫౌండేషన్, ఎల్‌బీనగర్ కామినేని హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'పల్లెకి వైద్యం' కార్యక్రమంలో భాగంగా 141వ ఉచిత వైద్య శిబిరాన్ని యాదగిరిగుట్ట డివిజన్ పోలీసు సిబ్బంది కోసం శనివారం నిర్వహించారు. యాదగిరిగుట్టలోని ఎస్ఎల్ఎన్ఎస్ ఫంక్షన్ హాల్‌లో డీఎస్పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన శిబిరాన్ని జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్ ప్రారంభించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. శిబిరంలో పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకు రక్తపోటు, మధుమేహం, ఈసీజీ, 2డీ ఎకో, బీఎండీ తదితర పరీక్షలు నిర్వహించి, వైద్యుల సలహా మేరకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. జనరల్ ఫిజీషియన్, గైనకాలజిస్ట్, ఆర్థోపెడిక్,



న్యూరో, జనరల్ మెడిసిన్ నిపుణులు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ అక్షాంశ్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ వ్యాయామం, శారీరక శ్రమకు ప్రాధాన్యం ఇవ్వాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా అనారోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి నివారించవచ్చని సూచించారు. విధి నిర్వహణలో ఒత్తిడి కారణంగా ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశమున్నందున పోలీసు సిబ్బంది ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. శ్రీ ఆర్కే హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ చావా రాజ్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి ఆరు నెలలకు ఒకసారి జనరల్ హెల్త్ చెకప్ చేయించుకోవడం అవసరమని, విధి ఒత్తిడిలో ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ శిబిరంలో వంద మందికి పైగా పోలీసు సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. శిబిరం విజయవంతానికి సహకరించిన కామినేని హాస్పిటల్ వైద్యులు, వారి బృందం, శ్రీ ఆర్కే హాస్పిటల్ సిబ్బంది, క్యాంపు ఇన్‌చార్జి ఎంపల్లి కొండల్‌రెడ్డికి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.



## తొలి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ జులై 25(వాయిస్ టుడే ): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని శ్రీనివాస నగర్‌లో గల శ్రీశ్రీశ్రీ శ్రీనివాస అభయ ఆంజనేయ స్వామి దేవస్థానం ఆవరణలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో, తొలి ఏకాదశి సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కొలన్ హన్మంత్ రెడ్డి నియోజకవర్గ ప్రజలందరూ సుఖ: శాంతులతో, ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో ఆనందంగా జీవించాలని స్వామివారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ,డివిజన్ అధ్యక్షులు బొమ్మ వెంకటేశ్వర రెడ్డి (తాతి రెడ్డి) , వరగాని వాసు , కొలన్ జీవన్ రెడ్డి , మురళి , డీసీసీ ప్రధాన కార్యదర్శి రావూరి మౌళేశ్వర రావు , స్థానిక నాయకులు, కార్యకర్తలు, భక్తులు మరియు కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## దర్బారు మైసమ్మ కాలనీలో రూ.27 లక్షల సీసీ రోడ్లకు కృషి చేసిన కూన శ్రీశైలం గౌడ్‌కు ఘన సన్మానం

కుత్బుల్లాపూర్ జూలై 25(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ రోడా మేస్త్రి నగర్ డివిజన్ పరిధిలోని దర్బారు మైసమ్మ కాలనీ వాసులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు ఈ సందర్భంగా దర్బారు మైసమ్మ కాలనీలో రూ.27 లక్షల వ్యయంతో మంజూరైన అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి విశేషంగా కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కాలనీవాసులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు అనంతరం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి , జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నియోజకవర్గ అభివృద్ధి పనులకు అవసరమైన నిధుల మంజూరులో పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తున్నారని పేర్కొన్నారు అలాగే గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబడిందని, ప్రజలు అనేక మౌలిక సదుపాయాల సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తోందని, ప్రతి కాలనీ అభివృద్ధే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కాజా బాయ్ తో, దర్బారు మైసమ్మ కాలనీ వాసులు లక్ష్మణ్, దేవదాస్, ప్రదీప్, రాజు గౌడ్, పవన్, శంకర్, అంబయ్య,ప్రసాద్ రావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ ఆఫ్ ప్రజలు
హైదరాబాద్
ఆదివారం 26 జూలై 2026



## జాతీయ రహదారి విస్తరణలో నష్టపోయే ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తాం..

### రుద్రారం గ్రామస్తులతో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి...

పటాన్ చెరు(వాయిస్ టుడే) : జాతీయ రహదారి 65 విస్తరణలో భాగంగా ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని రుద్రారం గ్రామంలో ప్రజలకు నష్టం కలగకుండా చర్యలు చేపట్టడంతో పాటు.. విస్తరణలో ఆస్తులు కోల్పోయే ప్రతి ఒక్కరికి సంపూర్ణ న్యాయం చేస్తామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి హామీ ఇచ్చారు. అతి త్వరలో జాతీయ రహదారుల సంస్థ ఈఎన్సి ధర్మారెడ్డి, జిల్లా కలెక్టర్ లతో కలిసి రుద్రారం గ్రామంలోనే సమావేశం ఏర్పాటు చేసి శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టబోతున్నట్లు తెలిపారు.

శనివారం సాయంత్రం రుద్రారం గ్రామంలోని వార్డు కార్యాలయంలో జాతీయ రహదారుల సంస్థ అధికారులు, స్థానిక కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులు విస్తరణ మూలంగా తాము ఎదుర్కొనబోయే నష్టాలను వివరించారు. రోడ్డు విస్తరణ ప్రారంభించే సమయంలో ఇరువైపులా 50 ఫీట్ల చొప్పున విస్తరణ పనులు చేపడతామని చెప్పి.. నేడు 75 గజాలు నిర్ణయించడం సరికాదని వారు ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు. దీని మూలంగా గ్రామస్తులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే జిఎంఆర్.. ప్రజల విజ్ఞప్తి మేరకు అతి త్వరలో జాతీయ రహదారుల సంస్థ ఈఎన్సి ధర్మారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతి జనులకు కలిసి గ్రామ వార్డు కార్యాలయంలోనే గ్రామస్తుల సమక్షంలో సమావేశము ఏర్పాటు చేసి శాశ్వత పరిష్కారం చూపెడతామని హామీ ఇచ్చారు. ప్రధానంగా నష్టపోయే నిర్మాణానికి పరిహారంతో పాటు మరోచోట ప్లాట్ కేటాయింపు, మిగిలిన స్థలాలకు ప్రభుత్వ అనుమతులు ఇచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో డిఈ సందీప్, శ్రీకాంత్, సీనియర్ నాయకులు, కౌన్సిలర్ పాండు, కౌన్సిలర్లు లతావెంకటేష్, రాజు, సందీప్ గౌడ్, మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, సిద్ధి వినాయక దేవాలయం కమిటీ చైర్మన్ హరి ప్రసాద్ రెడ్డి, మన్నె రాజు, బలరాం, మాజీ వార్డు సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.



## SIR సేవా యజ్ఞం విజయవంతంగా కొనసాగుతోంది

### ప్రజల కోసం 20వ రోజు కూడా నిరంతరంగా సేవలందించిన MDR ఫౌండేషన్

పటాన్ చెరు(వాయిస్ టుడే) : BRS రాష్ట్ర నాయకులు, MDR ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ నాయకత్వంలో పటాన్‌చెరు పట్టణంలో SIR (Special Intensive Revision) కార్యక్రమాన్ని ప్రజలకు మరింత చేరువ చేసే లక్ష్యంతో గత 20 రోజులుగా విస్తృత స్థాయిలో సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ప్రతి అర్హత ఉన్న ఓటరు వివరాలు సక్రమంగా నమోదు కావాలనే ఉద్దేశంతో ప్రత్యేకంగా విద్యార్థి వాలంటీర్ల బృందాన్ని ఏర్పాటు చేసి, ఫారమ్‌లను నింపడం, అవసరమైన పత్రాలపై అవగాహన కల్పించడం, నమోదు స్థితిని పరిశీలించడం, సందేహాలకు సమాధానాలు ఇవ్వడం వంటి సేవలను అందించారు. అలాగే దీూాలకు అవసరమైన సహకారం అందిస్తూ SIR ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు తోడ్పాటునందించారు. శ్రీనగర్, రాంకీ సింఫనీ, సింఫనీ పార్క్ హోమ్స్, ఏపీఆర్ లగ్జరియా, ప్రణీత్ ప్రణవ్ నైట్‌వుడ్స్, బండ్లగూడ గ్రామపంచాయతీ, శ్రీరామ్‌నగర్ కాలనీ, శాంతినగర్, రాఘవేంద్ర కాలనీ, మంజీరా స్కూల్ పరిసరాలు, గౌతమ్‌నగర్, మున్నూరుకాపు ఫంక్షన్ హాల్‌తో పాటు పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వీణ= ఫౌండేషన్ ూ×= హెల్ప్ డెస్కుల ద్వారా వేలాది మంది ప్రజలు సేవలు పొందారు. ప్రజలకు ఉపయోగపడే ఈ సేవా కార్యక్రమాలను స్థానికులు, విద్యార్థులు, దీూాలు అభినందిస్తూ, ప్రజా ప్రయోజనాల కోసం వీణ= ఫౌండేషన్ చేపడుతున్న కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. ఓటు హక్కు ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు. ప్రతి అర్హ ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా అందరూ సహకరించాలని, SIR ప్రక్రియకు సంబంధించిన ఎలాంటి సహాయం అవసరమైనా వీణ= ఫౌండేషన్‌ను సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు.



## తొలి ఏకాదశి సందర్భంగా అన్నదాన కార్యక్రమం

పటాన్ చెరు (వాయిస్ టుడే): ప్రతి శనివారం పటాన్చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని శ్రీ కోదండ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం ఈ రోజు శనివారం మరియు తొలి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్ రాజు,మెట్టు కళ్యాణ్ యాదవ్ ,సాయి చరణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

హైదరాబాద్, జూలై 25: బర్కత్ పుర లోని జీవశ్రీ ఆయుర్వేదిక్ వెల్నెస్ కేంద్రంలో ఈనెల 26వ తేదీన ఆదివారం ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 2:30 గంటల వరకు ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు డాక్టర్ జి.సత్యదీప తెలిపారు. వైద్య శిబిరంలో బిఎండి స్క్రీనింగ్, ఆయుర్వేద కన్సల్టేషన్, ఎముకల ఆరోగ్య మార్గదర్శనం, ఉంటుందని తెలిపారు. శాస్త్రీయంగా ఆయుర్వేదంపై ప్రజలు అవగాహన కలిగి ఉండటం అవసరమని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన పురాతన ఆయుర్వేద వైద్యాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## విద్యార్థుల, రాహుల్ గాంధీ పోరాటమే మంత్రి రాజీనామా ఇది బీజేపీ కి చెంపపెట్టు

### కొల్కురి నర్సింహా రెడ్డి అధ్యక్షులు సంగారెడ్డి జిల్లా ఐఎన్టియుసి పటాన్ చెరు పట్టణ కాంగ్రెస్ కమిటీ




పటాన్ చెరు (వాయిస్ టుడే): పటాన్చెరు పట్టణ కాంగ్రెస్ సంగారెడ్డి జిల్లా ఐఎన్టియుసి అధ్యక్షులు కొల్కురి నరసింహ రెడ్డి బాబా సాహెబ్ అంబేద్కర్ సర్కిల్ వద్ద కొవ్వొత్తుల ర్యాలీ అనంతరం మాట్లాడుతూ.. విద్యార్థులు దేశవ్యాప్తంగా గత 25 రోజులుగా అటు ఢిల్లీలో ఇటు పలు రాష్ట్రాలలో బీజేపీ మోదీ ప్రభుత్వం పరీక్షల ప్రశ్న పత్రాల లీకుల పై చేస్తున్న పోరాటం అలాగే పార్లమెంట్ లో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ పోరాటం తోనే బిజెపి ప్రభుత్వం మెట్టు దిగి కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం జరిగిందని అన్నారు రాబోయే రోజుల్లో ప్రజా కార్మిక వ్యతిరేక విధానాల పట్ల బిజెపి ప్రభుత్వంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో ఇదే స్ఫూర్తితో పోరాడుతామని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ పిసిసి కార్యదర్శి మతిన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రవి ముదిరాజ్ సాయిలు ముదిరాజ్ వేణు శ్రీనివాస్ యువజన కాంగ్రెస్ నాయకులు అక్షిత్ కార్మిక సంఘం నాయకులు రాజు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

## ఇస్నాపూర్ మున్సిపాలిటీలో మౌళిక వసతుల కల్పనకై కమీషనర్‌తో భేటీ అయిన మెట్టు శ్రీధర్



పటాన్ చెరు (వాయిస్ టుడే): ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు మౌలిక సమస్యలను తక్షణమే పరిష్కరించి, మున్సిపాలిటీని పరిశుభ్రమైన, హరిత, ఆధునిక మరియు ప్రజలకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని నవభారత్ నిర్మాణ్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు, తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెట్టు శ్రీధర్ మున్సిపల్ కమిషనర్‌ను కోరారు. మున్సిపాలిటీ పరిధిలో అనేక ప్రాంతాల్లో ఇంటి నంబర్ల కేటాయింపులో అస్పష్టత, పునరావృత నంబర్లు, నంబర్లు లేకపోవడం వంటి సమస్యల వల్ల ప్రజలు ఆస్తి పన్ను చెల్లింపులు, విద్యుత్, తాగునీటి కనెక్షన్లు, బ్యాంకు రుణాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరియు ఇతర అధికారిక సేవలను పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రత్యేక సర్వే నిర్వహించి ఇంటి నంబర్ల సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని కోరారు.

ఇస్నాపూర్ మున్సిపాలిటీని పరిశుభ్రమైన, హరిత మరియు ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ప్రతి వార్డులో క్రమబద్ధమైన చెత్త సేకరణ, మొక్కల పెంపకం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగ నియంత్రణతో పాటు ప్రజల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని అనేక కాలనీల్లో అంతర్గత సీసీ రోడ్లు, సమగ్ర డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్ల ముఖ్యంగా వర్షాకాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అవసరమైన ప్రాంతాల్లో నాణ్యమైన సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని కోరారు.

అదేవిధంగా పిల్లలు, మహిళలు, యువత మరియు వృద్ధుల ఆరోగ్యకర జీవనశైలిని ప్రోత్సహించేలా ప్రతి వార్డు లేదా కాలనీలో పార్కులు, వాకింగ్ ట్రాక్‌లు, ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి చెందుతున్న కొత్త కాలనీలు మరియు కొత్తగా నిర్మించిన ఇండ్లకు ఇప్పటికీ మున్సిపల్ తాగునీటి కనెక్షన్లు అందుబాటులో లేని ప్రాంతాలను గుర్తించి, అవసరమైన పైప్‌లైన్ విస్తరణ చేపట్టి, అర్హులైన ప్రతి ఇంటికి త్వరితగతిన తాగునీటి కనెక్షన్లు మంజూరు చేయాలని కోరారు. ప్రజలకు సురక్షితమైన తాగునీటి సరఫరా అందించడం మున్సిపాలిటీ ప్రాధాన్యతగా ఉండాలని సూచించారు. ఇస్నాపూర్ మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు ప్రజలు సమిష్టిగా కృషి చేయాలని మెట్టు శ్రీధర్ ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.




## పఠాన్‌చెరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 'షీ టీమ్స్' అవగాహన కార్యక్రమం

పఠాన్‌చెరు లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థినుల రక్షణ, చట్టపరమైన హక్కులు మరియు సమగ్ర భద్రతను లక్ష్యంగా చేసుకుని పఠాన్ చెరువు 'షీ టీమ్స్' (ూౌజు ంఋఎం) వింగ్ ఆధ్వర్యంలో "మహిళలు మరియు పిల్లల భద్రత" పై మంగళవారం విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి పటాన్‌చెరు షీ టీమ్స్ బృందంలో ముఖ్యంగా ఎస్సై శ్యామ్‌సుందర్ మరియు హెడ్ కానిస్టేబుల్ శివశంకర్ హాజరై, ప్రస్తుత సమాజంలో మహిళలు, విద్యార్థుల భద్రతా ప్రాముఖ్యతను క్షుణ్ణంగా వివరించారు. గతంలో జరిగిన నిర్భయ సంఘటన, శంషాబాద్ డాక్టర్ లావణ్య ఉదంతం వంటి చేదు ఘటనలను ప్రస్తావిస్తూ, ఆపద సమయంలో విద్యార్థినులు, మహిళలు ఎలా అప్రమత్తంగా ఉండాలో వివరించారు. చిన్నపిల్లల రక్షణ కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన 'పోక్సో చట్టం' (ూూజుూ) విశిష్టతను తెలపడంతో పాటు 'గుడ్ టచ్ - బ్యాడ్ టచ్' వ్యత్యాసాలను ఉదాహరణలతో విద్యార్థులకు స్పష్టం చేశారు.

## భారతి నగర్ డివిజన్‌లో ఎస్ఐఆర్ హెల్ప్‌డెస్క్‌లను సందర్శించిన మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి



పటాన్ చెరు (వాయిస్ టుడే): భారతి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ వెన్నవరం సింధు ఆదర్శ్ రెడ్డి నేడు డివిజన్ పరిధిలోని ఎల్ఐజీ వార్డ్ కార్యాలయంలోని పోలింగ్ స్టేషన్లు మరియు హెచ్ఐజీ మాధవనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన ఎస్ఐఆర్ (Special Intensive Revision) హెల్ప్‌డెస్క్‌లను సందర్శించారు. ఈ సందర్భంగా బూత్ లెవల్ అధికారులు మరియు బూత్ లెవల్ ఏజెంట్లు ఓటరు ఎన్యూమరేషన్ ఫారాలను నింపుతున్న విధానాన్ని పరిశీలించారు. అలాగే పోలింగ్ స్టేషన్ వారీగా ఇప్పటివరకు ఎంత శాతం ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించబడ్డాయో వివరాలను అడిగి తెలుసుకున్నారు. బూత్ లెవల్ ఏజెంట్లతో సమన్వయం చేసుకుంటూ ప్రతి పోలింగ్ స్టేషన్‌లో ఎన్యూమరేషన్ ఫారాల సమర్పణ శాతాన్ని మరింత పెంచేందుకు కృషి చేయాలని సంబంధిత అధికారులకు, ఏజెంట్లకు సూచించారు. అనంతరం స్థానిక ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రతి అర్హులైన ఓటరు తప్పనిసరిగా తమ ఎన్యూమరేషన్ ఫారాన్ని పూర్తి చేసి సంబంధిత బీఎల్ఓకు అందించాలని, తద్వారా తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# పాత్రికేయుల సమస్యలపై రేపే 'ఛలో పార్లమెంట్'

### జంతర్ మంతర్ వద్ద ఒక రోజు ధర్నా

### ఢిల్లీకి బయలుదేరిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు, జర్నలిస్టులు

హైదరాబాద్,జూలై 25: కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాల్సిన జర్నలిస్టుల సమస్యల పై రేపే తెలంగాణ జర్నలిస్టులు "ఛలో పార్లమెంట్" కార్యక్రమం చేపడుతున్నారు. ఇందులో భాగంగా ఈనెల 27న ఢిల్లీలోని పార్లమెంట్ (జంతర్ మంతర్) వద్ద ఒకరోజు ధర్నా చేయడానికి ఏర్పాట్లు జరిగాయి.తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి జర్నలిస్టులు ఇప్పటికే ఢిల్లీకి బయలుదేరారు. హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి, వరంగల్, ఖమ్మం, కరీంనగర్, నిజామాబాద్, సూర్యాపేట, మహబూబ్ నగర్ జిల్లాల నుంచి టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు శనివారం ఢిల్లీ బయలుదేరారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరుతున్నందున దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి, పార్లమెంట్ సభ్యుల దృష్టికి తీసుకు వెళ్ళి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ,తాము తొలిసారిగా "ఛలో పార్లమెంట్" కార్యక్రమం చేపడుతున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య తెలిపారు.

#### ప్రభుత్వం పరిష్కరించాల్సిన సమస్యలు

#### జర్నలిస్టుల రైల్వే రాయితీ పాస్‌ల పునరుద్ధరణ

దేశవ్యాప్తంగా జర్నలిస్టులకు రైలు ప్రయాణ చార్జీల్లో 50 శాతం రాయితీ కల్పిస్తూ దాదాపు పదిహేనేళ్ళు



కొనసాగించిన రైల్వే రాయితీ సదుపాయాన్ని కేంద్ర ప్రభుత్వం కోవిడ్ సందర్భంగా నిలిపివేసింది. దీనిని పునరుద్ధరించకపోవడంతో దేశవ్యాప్తంగా జర్నలిస్టులు. ఇబ్బందులకు గురవుతున్నారు.జర్నలిస్టుల రైల్వే రాయితీ పాసులను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తున్నారు.

#### జాతీయ మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి

దేశ వ్యాప్తంగా మీడియా రంగం విస్తరించిన నేపథ్యంలో వివిధ సమస్యలను పరిష్కరించేందుకు ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థానంలో నేషనల్ మీడియా కమీషన్ ఏర్పాటుచేయాలని కోరుతున్నారు.

#### నేషనల్ పెన్షన్ స్కీం ప్రవేశ పెట్టాలి

దేశవ్యాప్తంగా రిటైర్డ్, సీనియర్ జర్నలిస్టులు ఎటువంటి ఆదాయ వనరులు లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్ని రాష్ట్రాలలో రిటైర్డ్, సీనియర్ జర్నలిస్టులకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షన్ స్కీం అమలు చేస్తున్నప్పటికి జాతీయ స్థాయిలో పెన్షన్ స్కీం లేక పోవడం వల్ల మిగతా రాష్ట్రాలలో ఈ స్కీం అమలుకావడంలేదు. అందుకే దేశవ్యాప్తంగా ఒకే పెన్షన్ విధానం ఉండేలా జాతీయ పెన్షన్ పథకం అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

#### జర్నలిస్టుల రక్షణ చట్టం చేయాలి

దేశంలోని అనేక రాష్ట్రాలలో జర్నలిస్టుల పై దాడులు, హత్యలు, అక్రమ కేసుల బనాయింపు వంటి సంఘటనలు పెరిగిపోతున్నాయి. వీటిని

అరికట్టేందుకు పార్లమెంట్ లో జర్నలిస్టుల రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారు.

#### ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా కు చట్టబద్ధత కల్పించాలి

ఎలక్ట్రానిక్,డిజిటల్ మీడియాలకు పూర్తి స్థాయిలో చట్టబద్ధత లేకపోవడం వల్ల అనేక సమస్యలు, అనార్థాలు ఎదురవుతున్నాయి. వెంటనే ఈ మీడియాలకు చట్టబద్ధత కల్పించాలి.

#### ఇళ్ళస్థలాల పై సుప్రీం కోర్టు తీర్పును పునః సమీక్షించాలి

పాత్రికేయ సంఘాలకు, జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీలకు ప్రభుత్వ భూముల కేటాయింపును నిరాకరిస్తూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును సమీక్షించి, దేశవ్యాప్తంగా పాత్రికేయులకు ఇళ్ళ స్థలాలు కేటాయించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకో వాలని జర్నలిస్టులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ డిమాండ్ల సాధనకై 27న జరిగే ఛలో పార్లమెంట్ కార్యక్రమంలో పాల్గొనేందుకు తెలంగాణ రాష్ట్రం నుంచి తరలివెళుతున్నారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్, ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ లతో పాటు అనేకమంది నాయకులు, సభ్యులు బయలుదేరి వెళ్ళారు.

VOICE OF PRAJALU
వాయిస్ ఆఫ్ ప్రజలు
ప్రజల గొంతుక - నిజం కోసం..
తెలుగు దినపత్రిక



# జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రైతులతో అనుసంధానం చేయాలి

### గ్రామాల్లో మద్య నియంత్రణను కఠినంగా అమలు చేయాలి

### జాతీయ గ్రామీణ స్థితిగతుల కమిటీ చైర్మన్ వీస్ విజయ్ వర్మ పాకలపాటి



అలీగఢ్ (ఉత్తరప్రదేశ్), జూలై 25: గ్రామ పంచాయతీలను ఆర్థికంగా, పరిపాలనా పరంగా బలోపేతం చేయడంతో పాటు గ్రామాలను గ్రామ స్వరాజ్యం దిశగా తీర్చిదిద్దితేనే గ్రామీణ భారత్ స్వయం సమృద్ధిని సాధిస్తుందని ఆల్ ఇండియా పంచాయత్ పరిషత్ 19వ జాతీయ సదస్సు కార్యవర్గం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేసింది. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని అలీగఢ్‌లో నిర్వహించిన 19వ జాతీయ సదస్సులో పలు కీలక తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా పంచాయత్ పరిషత్ జాతీయ అధ్యక్షుడు, కేంద్ర మాజీ మంత్రి సుభోద్ కాంత్ సహాయ్ మాట్లాడుతూ, రాజ్యాంగంలోని 73వ, 74వ రాజ్యాంగ సవరణలు ఇప్పటికీ అనేక రాష్ట్రాల్లో పూర్తిస్థాయిలో అమలుకాకపోవడం ఆందోళనకరమని అన్నారు. గ్రామీణ స్థానిక సంస్థలకు రాజ్యాంగబద్ధంగా కల్పించిన అధికారాలు, నిధులు, విధులను సమర్థంగా అమలు చేయకపోతే గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగం పెరిగి దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతుందని హెచ్చరించారు.

ఆల్ ఇండియా పంచాయత్ పరిషత్ జాతీయ కార్యదర్శి, దక్షిణాది రాష్ట్రాల సమన్వయకర్త, జాతీయ గ్రామీణ స్థితిగతుల కమిటీ చైర్మన్ వీస్ విజయ్ వర్మ పాకలపాటి మాట్లాడుతూ, దక్షిణాది రాష్ట్రాల్లో గ్రామ పంచాయతీల పరిస్థితిపై నిర్వహించిన అధ్యయనంలో అధిక సంఖ్యలో సర్పంచులు నిధుల లేమితో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేని పరిస్థితి ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. ఇదే పరిస్థితి దేశవ్యాప్తంగా కూడా కొనసాగుతోందని పేర్కొంటూ, కేవలం చెక్ పవర్ ఇవ్వడం సరిపోదని, స్థానిక సంస్థలకు కేటాయించిన నిధులను సకాలంలో విడుదల చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ప్రస్తుతం సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు ప్రభుత్వాల దయాదాక్షిణ్యాలపై ఆధారపడే పరిస్థితి ఏర్పడటంతో ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించలేక అనేక ఇబ్బందులు, అవమానాలు ఎదుర్కొంటున్నారని అన్నారు. స్థానిక సంస్థలకు సంపూర్ణ అధికారాలు, ఆర్థిక స్వయం ప్రతిపత్తి కల్పించినప్పుడే మహాత్మా గాంధీ ఆశయమైన గ్రామ స్వరాజ్యం సాకారమవుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామాల్లో అడుగడుగునా పెరుగుతున్న మద్యం దుకాణాల కారణంగా యువత మద్యానికి బానిసలుగా మారి, దేశాభివృద్ధికి ఉపయోగపడాల్సిన ఒక తరం నిర్వీర్యమవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామీణ సమాజ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో మద్య నియంత్రణను కఠినంగా అమలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.

అలాగే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రైతులతో అనుసంధానం చేయాలని విజ్ఞప్తి చేశారు. వ్యవసాయానికి అవసరమైన పనులను ఉపాధి హామీ పథకంతో అనుసంధానం చేయడం ద్వారా రైతులకు ఉపశమనం కలుగుతుందని, లేకపోతే రైతాంగం మరింత సంక్షోభంలోకి వెళ్లే ప్రమాదం ఉందన్నారు. గ్రామీణ భారత్ సుభిక్షంగా ఉండాలంటే వ్యవసాయానికి ఉపాధి హామీ అనుసంధానం మరియు మద్య నియంత్రణ అనే రెండు అంశాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ప్రాధాన్యంతో చర్యలు చేపట్టాలని కోరారు.

న్యూఢిల్లీలో తెలంగాణ పంచాయత్ పరిషత్ భవన నిర్మాణానికి ఆల్ ఇండియా పంచాయత్ పరిషత్ సముదాయంలో స్థలం కేటాయించాలని వీస్ విజయ్ వర్మ పాకలపాటి, తెలంగాణ పంచాయత్ పరిషత్ అధ్యక్షుడు ఎం. ఎ. జలీల్, గ్రేటర్ హైదరాబాద్ నగరపాలిక అధ్యక్షురాలు ఝాన్సీ సంయుక్తంగా విజ్ఞప్తి చేశారు. ఈ జాతీయ సదస్సుకు తెలుగు రాష్ట్రాల నుంచి తెలంగాణ పంచాయత్ పరిషత్ అధ్యక్షుడు ఎం. ఎ. జలీల్, ఆంధ్రప్రదేశ్ పంచాయత్ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు చిదంబరం రెడ్డి, గ్రేటర్ హైదరాబాద్ నగరపాలిక అధ్యక్షురాలు ఝాన్సీ, ఇటీవల ఆల్ ఇండియా పంచాయత్ పరిషత్ జాతీయ కార్యదర్శిగా నియమితులైన పి. సత్యనారాయణ, తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు హాజరయ్యారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధుల సమక్షంలో ఘనంగా నిర్వహించిన ఈ సదస్సులో ఆల్ ఇండియా పంచాయత్ పరిషత్ కార్యనిర్వాహక అధ్యక్షుడు డా. అశోక్ చౌహాన్, ఉపాధ్యక్షుడు ధ్యాన్‌పాల్ సింగ్, ప్రధాన కార్యదర్శి అనిల్ శర్మ, కేంద్ర కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ-ఎస్టీల హక్కుల కోసం భారీ సమరం

## ఆగస్టు 8న 'చలో ఇందిరా పార్క్'

### చేవెళ్ల డిక్లరేషన్ అమలు చేయాలి.. లేదంటే ఉద్యమమే!

### ఆగస్టు 8న 'చలో ఇందిరా పార్క్'కు ఎస్సీ--ఎస్టీ సంఘాల పిలుపు

### బీసీవై పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీల ఆత్మగౌరవ మహాధర్నా విజయవంతం చేయాలని పిలుపు

### మహాధర్నా ఇన్‌చార్జి తీగల అశోక్ కుమార్, ఎస్సీ 57 కులాల పోరాట హక్కుల జాతీయ అధ్యక్షులు బైరి వెంకటేశం ఆధ్వర్యంలో మీడియా సమావేశం



హైదరాబాద్ (వాయిస్ టుడే) : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రకటించిన చేవెళ్ల డిక్లరేషన్‌లోని హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 8న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద 'ఎస్సీ-ఎస్టీల ఆత్మగౌరవ మహాధర్న' నిర్వహిస్తున్నట్లు భారత చైతన్య యువజన పార్టీ, 59 షెడ్యూల్డ్ కులాల ఐక్యవేదిక సంయుక్తంగా ప్రకటించాయి. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మహాధర్నా ఇన్‌చార్జి తీగల అశోక్ కుమార్ మాట్లాడుతూ, 2023 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన చేవెళ్ల డిక్లరేషన్ హామీలు ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లకు పైగా గడిచినా అమలుకు నోచుకోలేదని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే హామీల అమలుకు స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

### సామజిక న్యాయం కోసం బోడె రామచంద్ర యాదవ్ పోరాటం

భారత చైతన్య యువజన పార్టీ జాతీయ అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాటం చేస్తున్న నాయకుడని పార్టీ నేతలు పేర్కొన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీతో పాటు అన్ని బడుగు, బలహీన వర్గాల హక్కుల సాధనే లక్ష్యంగా ఆయన ఉద్యమాలను ముందుండి నడిపిస్తున్నారని తెలిపారు. ఫిబ్రవరి 22న బీసీల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నిర్వహించిన "బీసీ సింహగర్జన" బహిరంగ సభకు దాదాపు మూడు లక్షల మంది ప్రజలు హాజరుకావడం ఆయన నాయకత్వానికి నిదర్శనమని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం జాప్యం చేస్తున్న సమయంలో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి పోరాట స్ఫూర్తిని చాటుకున్నారని పేర్కొన్నారు. ఇప్పుడు అదే స్ఫూర్తితో తెలంగాణలో ఎస్సీ, ఎస్టీ సమాజాల న్యాయమైన హక్కుల సాధన కోసం కూడా పార్టీ తరఫున ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. వెనుకబడిన వర్గాల సంక్షేమం, సామాజిక న్యాయం కోసం ప్రభుత్వం వెంటనే చేవెళ్ల డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

### చేవెళ్ల డిక్లరేషన్‌లో కీలక హామీలు

చేవెళ్ల డిక్లరేషన్‌లో ఎస్సీ రిజర్వేషన్లను 18 శాతానికి పెంచడం, ఎస్సీ--ఎస్టీ కార్పొరేషన్లకు తగిన నిధులు కేటాయించడం, విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించే పథకాలు అమలు చేయడం, అంబేద్కర్ అభయహస్తం పథకం ద్వారా ఎస్సీ కుటుంబాలకు రూ.12 లక్షల ఆర్థిక సహాయం, ఇందిరమ్మ ఇళ్లలో ఎస్సీ--ఎస్టీలకు ప్రాధాన్యం, మూడు ప్రత్యేక ఎస్సీ కార్పొరేషన్ల ఏర్పాటు, పోడు భూములకు హక్కు పట్టాల మంజూరు వంటి పలు హామీలు ఉన్నాయని ఆయన గుర్తు చేశారు.

ఎస్సీ 57 కులాల పోరాట హక్కుల జాతీయ అధ్యక్షులు బైరి వెంకటేశం మాట్లాడుతూ... రాష్ట్రంలో దళితులకు అన్యాయం జరుగుతోందని, ముఖ్యమంత్రి ప్రకటనలు మాటల వరకే పరిమితం అవుతున్నాయని మండిపడ్డారు. రిజర్వేషన్లు అమలు జరగడం లేదన్నారు. ాజ కార్పొరేషన్ లకు నిధులు ఇవ్వడం లేదని, దళితుల పథకాలు అమలు ఆపేశారని విమర్శించారు. కుల ధ్రువీకరణ పత్రాల కోసం కూడా పోరాడాల్సి వస్తుందన్నారు. ఆగస్టు 8న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద వేలాది మందితో 'ఎస్సీ-ఎస్టీల ఆత్మగౌరవ మహాధర్న' నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

### హామీల అమలులో జాప్యంపై అసంతృప్తి

2023 ఆగస్టు 26న చేవెళ్లలో జరిగిన బహిరంగ సభలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అప్పటి టీపీసీసీ అధ్యక్షుడు, ప్రస్తుత ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఈ హామీలను ప్రజలకు ఇచ్చారని తెలిపారు. అయితే ప్రభుత్వం ఏర్పడిన తరువాత కూడా హామీల అమలుపై స్పష్టమైన పురోగతి కనిపించడం లేదని, కనీసం సమీక్ష కూడా నిర్వహించకపోవడం బాధాకరమని ఎస్సీ, ఎస్టీ వర్గాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేసినప్పటికీ జనాభా దామాషా ప్రకారం ఎస్సీ రిజర్వేషన్లను 18 శాతానికి పెంచుతామని ఇచ్చిన హామీ ఇప్పటికీ అమలు కాలేదని పేర్కొన్నారు. అలాగే అంబేద్కర్ అభయహస్తం, ఇందిరమ్మ ఇళ్లు, కార్పొరేషన్లకు నిధులు, పోడు భూముల హక్కుల వంటి అంశాల్లోనూ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేరలేదని విమర్శించారు.

### 59 షెడ్యూల్డ్ కులాల ఐక్యతే లక్ష్యం

రాష్ట్రంలోని 59 షెడ్యూల్డ్ కులాలను ఐక్యం చేసి వారి హక్కుల సాధన కోసం ఈ మహాధర్న నిర్వహిస్తున్నట్లు తీగల అశోక్ కుమార్ తెలిపారు. భారత చైతన్య యువజన పార్టీ జాతీయ అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ నాయకత్వంలో బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం



ఉద్యమాలు కొనసాగుతున్నాయని చెప్పారు. గతంలో బీసీ సింహగర్జన, ఆమరణ నిరాహార దీక్షల ద్వారా బీసీ సమస్యలను రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశం చేసినట్లు గుర్తు చేశారు. ఎస్సీ 57 కులాల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు బైరి వెంకటేశం, వివిధ సామాజిక సంఘాల నాయకులు, మేధావులు, ప్రజాప్రతినిధులు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలను చైతన్యపరుస్తున్నారని తెలిపారు.

### ఆగస్టు 8న భారీగా పాల్గొనాలని పిలుపు

ఆగస్టు 8న జరిగే ఎస్సీ--ఎస్టీ ఆత్మగౌరవ మహాధర్నలో రాష్ట్రవ్యాప్తంగా 59 షెడ్యూల్డ్ కులాల నాయకులు, ఎస్సీ--ఎస్టీ సంఘాలు, సామాజిక సంస్థలు, మేధావులు, విద్యార్థి, యువజన, మహిళా సంఘాల ప్రతినిధులు, భారత చైతన్య యువజన పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు భారీ సంఖ్యలో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేసి ఎస్సీ, ఎస్టీ వర్గాలకు న్యాయం చేయాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

"చేవెళ్ల డిక్లరేషన్ అమలు చేయాలి – ఎస్సీ, ఎస్టీలకు సామాజిక న్యాయం అందించాలి -- ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి" అనే నినాదాలతో ఆగస్టు 8న జరిగే 'చలో ఇందిరా పార్క్ -- ఎస్సీ, ఎస్టీల ఆత్మగౌరవ మహాధర్న'ను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రజలు, ప్రజాసంఘాలు, మేధావులు, విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులకు భారత చైతన్య యువజన పార్టీ, 59 షెడ్యూల్డ్ కులాల ఐక్యవేదిక సంయుక్తంగా పిలుపునిచ్చాయి.

ఈ సమావేశంలో మహా ధర్నా ఇంచార్జ్ తీగల అశోక్ కుమార్, ఎస్సీ 57 వీదీూజ కులాల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు బైరి వెంకటేశంతో పాటు, భారత చైతన్య యువజన పార్టీ రాష్ట్ర ాాజ సభ్యులు వడిపల్లి రామకృష్ణ, చిల్లర శ్రీనివాస్ యాదవ్, గౌరీగారి ఆగమయ్య, వివేక్ యాదవ్, కార్తిక్ యాదవ్, సాయి కృష్ణ, విజయ్, 59 ఎస్సీ కులాల ప్రతినిధులుగా లలిత, రామ దిలీప్ కుమార్, ఉపదే సనదన్, పోతుల మల్లేష్, బొబ్బిలి రమేష్, బైండ్ల దేవేందర్, పంబాల ఎల్లేష్ తదితరులు హాజరయ్యారు. రాష్ట్ర నాయకులుగా +ఎవీజ కన్వీనర్ తేజో విజయ కుమారి, దాసరి నరసింహ, అడ్డాల నరేష్, దాసరి రవి కుమార్ తదితరులు కార్యక్రమంలో పాల్గొని తమ మద్దతు తెలిపారు.

## అంతర్జాతీయ వేదికపై తెలంగాణకు గర్వకారణంగా ఫెర్టీ9 వరంగల్ ఫెర్టిలిటీ సెంటర్

### ప్రపంచ సదస్సుల్లో 19 పరిశోధనా పత్రాల సమర్పణ.. ప్రపంచ స్థాయిలో ప్రతిభ చాటిన వైద్య బృందం

### కృత్రిమ మేధస్సు ఆధారిత సంతానోత్పత్తి పరిశోధనలకు శ్రీకారం.. నీడిల్-రహిత ఐవీఎఫ్ సేవలు అందుబాటులోకి

హనుమకొండ, జూలై 26: ప్రపంచ ఐవీఎఫ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణకు చెందిన ప్రముఖ సంతానోత్పత్తి వైద్య సేవల సంస్థ ఫెర్టీ9 మరోసారి అంతర్జాతీయ వేదికపై తన ప్రతిభను చాటింది. ప్రపంచ ప్రఖ్యాత సదస్సుల్లో వరుసగా పరిశోధనా పత్రాలను సమర్పించి, తెలంగాణతో పాటు దేశానికే గర్వకారణంగా నిలిచింది. పరిశోధన, ఆధునిక వైద్య సాంకేతికత, రోగి-కేంద్రిత సేవలతో ఫెర్టీ9 అంతర్జాతీయ స్థాయిలో విశిష్ట గుర్తింపు పొందింది. ఈ ఏడాది నిర్వహించిన యూరోపియన్ సొసైటీ ఆఫ్ హ్యూమన్ రీప్రొడక్షన్ అండ్ ఎంబ్రియాలజీ సదస్సులో నాలుగు పరిశోధనా పత్రాలు, ఒక ప్రత్యక్ష శాస్త్రీయ ప్రజెంటేషన్, జపాన్ రాజధాని టోక్యోలో జరిగిన అంతర్జాతీయ సదస్సులో మరో నాలుగు పరిశోధనా పత్రాలు, అలాగే ఆసియా పసిఫిక్ ఇనిషియేటివ్ ఆన్ రీప్రొడక్షన్ సదస్సులో ఏకంగా 11 పరిశోధనా పత్రాలను ఫెర్టీ9 వైద్య నిపుణులు సమర్పించి ప్రశంసలు అందుకున్నారు.

గత ఐదేళ్లుగా నిర్వహించిన గర్భధారణకు సహాయక గర్భాశయ గర్భధారణ చికిత్స (ఐయూఐ) ఫలితాల ఆధారంగా చేపట్టిన పరిశోధనలో మహిళల్లో పెరుగుతున్న వివాహ వయస్సు, ఉద్యోగ ఒత్తిడి, రాత్రి పూట విధులు, పురుషుల్లో వీర్య నాణ్యత తగ్గడం, డీఎన్ఏ దెబ్బతినడం వంటి అంశాలు సంతానోత్పత్తిపై చూపుతున్న ప్రభావాన్ని విశ్లేషించారు. దేశంలో మొత్తం సంతానోత్పత్తి రేటు క్రమంగా తగ్గుముఖం పడుతున్న నేపథ్యంలో తెలంగాణలో అది 1.8, ఆంధ్రప్రదేశ్‌లో 1.7కు చేరడం ఆందోళనకర పరిణామమని ఫెర్టీ9 పేర్కొంది. ఈ సందర్భంగా ఫెర్టీ9 వరంగల్ డిప్యూటీ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ అనూష కూషణపల్లి మీడియాతో మాట్లాడుతూ.. మారుతున్న జీవనశైలి, ఆలస్య వివాహాలు, ఉద్యోగ ఒత్తిడి, పాలీసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ (పీసీఓఎస్), పురుషుల్లో వీర్య నాణ్యతలో మార్పులు వంటి కారణాలతో సంతాన సమస్యలు పెరుగుతున్నాయని తెలిపారు. అయితే సరైన సమయంలో నిపుణులను సంప్రదించి అవసరమైన పరీక్షలు, ఆధునిక చికిత్సలు ప్రారంభిస్తే విజయావకాశాలు గణనీయంగా పెరుగుతాయని చెప్పారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన అత్యాధునిక వైద్య సాంకేతికత, వ్యక్తిగత వైద్య సంరక్షణతో ప్రతి దంపతికి అత్యుత్తమ సేవలు అందించేందుకు ఫెర్టీ9 కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

ప్రపంచ ఐవీఎఫ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫెర్టీ9 తన 11 కేంద్రాల్లో నీడిల్-రహిత ఐవీఎఫ్ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చింది. దీని ద్వారా రోజువారీ ఇంజెక్షన్ల వల్ల కలిగే నొప్పి, భయాందోళనలను గణనీయంగా తగ్గించవచ్చని సంస్థ వెల్లడించింది. అదే విధంగా కృత్రిమ మేధస్సు (ఏఐ) ఆధారిత సంతానోత్పత్తి పరిశోధనలను కూడా ఫెర్టీ9 విస్తృతంగా చేపడుతోంది. దీని ద్వారా ఐవీఎఫ్ విజయశాతాన్ని మరింత పెంచడంతో పాటు గర్భం స్థిరపడకపోవడం, పునరావృత గర్భస్రావాల సమస్యలను తగ్గించడమే లక్ష్యంగా పనిచేస్తోంది. భవిష్యత్తులో గర్భం స్థిరపడకపోవడం, గర్భస్రావాల నివారణకు ప్రత్యేకంగా ఉన్నత ప్రతిభా కేంద్రం ఏర్పాటు చేసి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల దంపతులకు ప్రపంచ స్థాయి సంతానోత్పత్తి వైద్య సేవలను మరింత చేరువ చేయనున్నట్లు ఫెర్టీ9 ప్రకటించింది.



## ఘనంగా రాష్ట్రస్థాయి యోగా పోటీలు

కరీంనగర్,జూలై 25(వాయిస్ టుడే): ప్రస్తుతం ఉన్న ప్రతి క్రీడకు యోగానే మూలాధారమని దాని నుండి అన్ని క్రీడలు ఉద్భవించినట్లు కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తెలిపారు.విన్యాస యోగ సెంటర్ కరీంనగర్ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి ఆహ్వానిత యోగా పోటీలకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాకు విశిష్ట చరిత్ర ఉందని మన పూర్వీకులు అందించిన గొప్ప వారసత్వ సంపదని తెలిపారు.ఈ క్రీడలో రాణించాలన్న ప్రాథమికంగా యోగా అభ్యసించడం తప్పనిసరి అన్నారు. తత్ఫలితంగా క్రీడాకారులు ఉన్నత స్థితికి ఎదుగుతారన్నారు. యోగా అభివృద్ధికి విన్యాస యోగ కేంద్రం కృషి చేయడం అభినందనీయమన్నారు.తెలంగాణ రాష్ట్ర యోగ అసోసియేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ యోగ అభ్యసన ప్రతి ఇంట తప్పనిసరి అన్నారు.ఆరోగ్యకర సమాజ నిర్మాణాంలో యోగాది ముఖ్య భూమిక అన్నారు. యోగాలో రాష్ట్రంలోనే కరీంనగర్ ప్రథమ స్థానంలో ఉందని అన్నారు. అనంతరం విన్యాస యోగ కేంద్రాన్ని అతిథులు లాంఛనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ బేస్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు చల్లా హరిశంకర్,జిల్లా యోగా అసోసియేషన్ఉపాధ్యక్షులు కన్న కృష్ణ,కార్పొరేటర్ జయశ్రీ, తెలంగాణ యోగ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి సిద్ధారెడ్డి, యోగ విన్యాసం కేంద్ర అధ్యక్షులు ప్రశాంత్,ఆనంద కిషోర్,జిల్లా యోగ అసోసియేషన్ కార్యదర్శి కుంటి రామకృష్ణ సాయి,సుధాంస్ రెడ్డి, కోచ్ లు గంగాధర్,నాగార్జున, కిష్టయ్య,మల్లేశ్వరి,అశోక్,రాజు, వాణి,బీఆర్ఎస్ నాయకులు సుంకి శాల సంపత్ రావు,కర్ర సూర్య శేఖర్,జువ్వాడి రాజేశ్వర్ రావు,పెద్ది రమేష్,నేతి రవివర్మ,మిడిదొడ్డి నవీన్,జిపి స్వామి,పాల్గొన్నారు.

## మట్టపల్లి మున్నూరు కాపు సత్రంలో అన్నదానం

సూర్యాపేట, మట్టపల్లి/జూలై 25: సూర్యాపేట జిల్లా, మఠంపల్లి మండలం మట్టపల్లి , శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో ఉన్న శ్రీకృష్ణదేవరాయ మున్నూరు కాపు అన్నదాన సత్రంలో తొలి ఏకాదశి సందర్భంగా రామిశెట్టి విజయ శ్రీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సత్రం అధ్యక్షులు తోట వెంకయ్య నాయుడు, విజయ శ్రీ మాట్లాడుతూ లక్ష్మీనరసింహ స్వామి సన్నిధిలో ఉన్న మున్నూరు కాపు అన్నదాన సత్రంలో ప్రతి శనివారం, దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాలు జరుగుతాయని, అదేవిధంగా పండగ సందర్భాల్లో వేలాదిమంది భక్తులకు సత్రంలోఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామిశెట్టి విజయశాంతి అప్పారావు, బజ్జూరి విజయమ్మ, సత్యవతి ,శ్రీనివాస్ , నాగేశ్వరరావు, కాశయ్య, సత్రం డైరెక్టర్లు, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.



వాయిస్
హైదరాబాద్
ఆదివారం 26 జూలై 2026



## బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత ఎంపీ వద్దిరాజుకు వెల్లువెత్తిన శుభాకాంక్షలు

కొత్తగూడెంలో ఘన సన్మానాలు -- పలువురు ప్రముఖుల అభినందనలు

కొత్తగూడెం, జూలై 25 (వాయిస్ టుడే): రాజ్యసభలో బీఆర్ఎస్ పక్ష నేతగా, పార్లమెంటరీ పార్టీ లీడర్‌గా నియమితులైన రాజ్యసభ సభ్యుడు లిలివద్దిరాజు రవిచంద్రలిలికు శుభాకాంక్షలు, సన్మానాలు వెల్లువెత్తాయి. కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్న ఆయన, పార్లమెంటరీ పార్టీ లీడర్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా శనివారం కొత్తగూడెం జిల్లా కేంద్రానికి విచ్చేసి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు ఎంపీ వద్దిరాజును కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానిస్తూ అభినందనలు తెలిపారు.



గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ లిలిదిండిగల రాజేందర్, చుంచుపల్లి మాజీ ఎంపీపీ బాదావత్ శాంతి, సీతారాములు ఎంపీ రవిచంద్రను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. బాదావత్ శ్రీకాంత్, పూజ పుష్పగుచ్ఛం అందజేసి ఆయనను సన్మానించారు. అలాగే లిలిడాక్టర్ ప్రవీణ్ రెడ్డిలిలి తన కుటుంబ సభ్యులతో కలిసి ఎంపీ వద్దిరాజును శాలువాతో సత్కరించి, గౌతమ బుద్ధుడి ప్రతిమను జ్ఞాపికగా బహుకరించారు. టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు అమర్నేని రామారావు, నాయకులు విజయలక్ష్మి, ఉషారాణి, సోమయ్య తదితరులు కూడా ఎంపీ రవిచంద్రను శాలువాలతో సన్మానించి, రాజ్యసభలో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్‌గా నియమితులైన సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలిపారు.

## కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా ప్రజాస్వామ్యవాదుల విజయం

### ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

### విద్యార్థుల పోరాటానికి కేంద్రం తలొగ్గిందన్న బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత



హైదరాబాద్, జూలై 25 (వాయిస్ టుడే): నీట్ ప్రశ్నాపత్రం లీక్ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం విద్యార్థులు, యువత, ప్రజాస్వామ్యవాదుల విజయమని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్, రాజ్యసభ సభ్యుడు లిలివద్దిరాజు రవిచంద్రలిలి పేర్కొన్నారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై విద్యార్థులు, యువత చేపట్టిన ఉద్యమం దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్య పోరాటానికి నిదర్శనంగా నిలిచిందన్నారు. విద్యార్థుల ఆగ్రహావేశం ఏ స్థాయిలో ఉంటుందో దేశం, ప్రపంచం మరోసారి చూసిందని వ్యాఖ్యానించారు. ఎన్ని ఆంక్షలు విధించినా, బెదిరింపులు, నిర్బంధాలు, లాఠీచార్జీలు జరిగినా, ఉద్యమకారులను దేశద్రోహులు, సంఘవిద్రోహులుగా ముద్ర వేయడానికి ప్రయత్నించినా యువత వెనక్కి తగ్గకుండా పోరాడడంతో కేంద్ర ప్రభుత్వం దిగిరాక తప్పలేదని ఆయన అన్నారు. విద్యార్థుల ఉద్యమంలో న్యాయం ఉందని గుర్తించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లిలికే.టి. రామారావులిలి స్వయంగా ధర్నాలో పాల్గొని సంఘీభావం ప్రకటించారని రవిచంద్ర గుర్తు చేశారు. విద్యార్థుల ఆగ్రహానికి పార్లమెంట్ గేట్లు కూడా మూసివేయాల్సిన పరిస్థితి ఏర్పడిందంటే వారి ఉద్యమ శక్తి ఎంత బలంగా ఉందో పాలకులు అర్థం చేసుకోవాలని ఆయన అన్నారు. ఎన్నికల సందర్భంగా విద్యార్థులు, నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఎంపీ వద్దిరాజు డిమాండ్ చేశారు. భవిష్యత్తులో దేశంలో ఎలాంటి పోటీ పరీక్షల ప్రశ్నాపత్రాలు లీక్ కాకుండా, పరీక్షల నిర్వహణలో అక్రమాలకు తావులేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.



## బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కళ్ళ జోళ్ళ పంపిణీ

( భద్రాచలం, జూలై 25 ) చర్ల మండలం లింగాపురం గ్రామంలో భద్రాచలం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం భద్రాచలం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ శివ నాయక్ కళ్ళజోళ్లు పంపిణీ చేసారు. గతం లో భద్రాచలం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ శివ నాయక్ ప్రోత్సహం తో లింగాపురం గ్రామం లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఆ శిబిరంలో గుర్తించిన అర్హులైన పేదలకు కళ్ళజోళ్లు పంపిణీ చేశారు. ఇందుకు అవసరమైన నిధిని భద్రాచలం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ శివ నాయక్ సహకారం తో న్యాయవాదులు భాగస్వాములై సమకూర్చారు. మేజిస్ట్రేట్ శివ నాయక్ రూ. 20 వేల రూపాయలు విరాళం ఇచ్చారని, మిగతా 15 వేల రూపాయలను న్యాయవాదులు విరాళాలు గా అందించారని బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొడాలి శ్రీనివాసన్, కార్యదర్శి పూసాల శ్రీనివాసాచారి తెలిపారు. ఈ కార్యక్రమం లో న్యాయవాదులు ఎం.వి.రమణారావు, రావి రామ్మోహన్ రావు, ఆవులూరి సత్యనారాయణ, దాట్ల సంధ్య, పేరాల వెంకటేశ్వర్లు, ఎస్ సతీష్, వర్ధన్, ఎస్.మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.





# రాజ్యసభలో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేతగా ఎంపీ వద్దిరాజుకు ఘన స్వాగతం

### కొత్తగూడెంలో గులాబీ శ్రేణుల భారీ ర్యాలీ - గజమాలలతో సన్మానం

కొత్తగూడెం, జూలై 25 (వాయిస్ టుడే): రాజ్యసభలో బీఆర్ఎస్ పక్ష నేత, పార్లమెంటరీ పార్టీ లీడర్‌గా నియమితులైన అనంతరం తొలిసారిగా కొత్తగూడెం తెలంగాణ భవన్‌కు విచ్చేసిన రాజ్యసభ సభ్యుడు లిలివద్దిరాజు రవిచంద్రలిలికు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. తెలంగాణ భవన్ వద్ద గులాబీ శ్రేణులు పెద్ద ఎత్తున బాణాసంచా కాలుస్తూ, లిలి"జై తెలంగాణ"లిలి నినాదాలతో ఎంపీ రవిచంద్రకు స్వాగతం తెలిపారు. అనంతరం ఆయన తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి, పుష్పాంజలి ఘటించారు.

ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎంపీ రవిచంద్రకు పుష్పగుచ్ఛాలు అందజేసి, గజమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఉన్న రవిచంద్ర చేత కేక్ కట్ చేయించి, మిఠాయిలు పంచిపెట్టి, ప్రత్యేకంగా రూపొందించిన ఆయన చిత్రపటాన్ని బహుకరించారు. రాజ్యసభలో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా నియమితులైన సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా బీఆర్ఎస్ కార్యకర్తలు "జై తెలంగాణ -- జై జై తెలంగాణ", "బీఆర్ఎస్ జిందాబాద్", "కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి"లిలి అంటూ నినాదాలతో తెలంగాణ భవన్ పరిసరాలను మార్మోగించారు. అంతకుముందు లోతువాగులోని బీఆర్ఎస్ లక్ష్మీదేవిపల్లి మండల శాఖ అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వర్లులిలి ఆహ్వానం మేరకు ఆయన నివాసానికి వెళ్లిన ఎంపీ రవిచంద్రను కుటుంబ సభ్యులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లిలివేల్పుల దామోదర్‌లిలి, పార్టీ నాయకుడు లిలిఅనుదీప్‌లిలి తదితరులు కూడా ఎంపీని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ లిలికాపు సీతామహాలక్ష్మిలిలి, పార్టీ నాయకులు లిలిఏనుగుల రాకేష్ రెడ్డిలిలి, లిలికొట్టి వెంకటేశ్వర్లులిలి, లిలిరమాకాంత్‌లిలి, లిలినవతన్‌లిలి, లిలికన్నిలలిలితో పాటు వందలాది మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మేయర్ సుడిగాలి పర్యటన

### ఇంటిగ్రేటెడ్ మార్కెట్లు నిర్ణీత గడువులోపు నాణ్యతతో పనులు పూర్తి చేయాలి: మేయర్ కొలగాని శ్రీనివాస్



కరీంనగర్,జూలై 25(వాయిస్ టుడే): నగర ప్రజలకు అత్యాధునిక మౌలిక వసతులు అందించాలనే లక్ష్యంతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్లు నిర్మిస్తున్నామని కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. డిప్యూటీ మేయర్ సునీల్ రావు,మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి మేయర్ నగరంలోని పలు అభివృద్ధి పనులను ఆకస్మికంగా పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న ఇంటిగ్రేటెడ్ వెజ్ ,నాన్-వెజ్ మార్కెట్లు,ఐసీడీఎస్ భవనం, పార్కింగ్ మరియు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. పద్మనగర్ ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్-వెజ్ మార్కెట్,కాశ్మీర్‌గడ్డ ఇంటిగ్రేటెడ్ మార్కెట్,కలెక్టర్ క్యాంప్ కార్యాలయం ఎదురుగా నిర్మాణంలో ఉన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ సందర్శించిన మేయర్ పారిశుధ్యం,వినియోగదారుల సౌకర్యాలు, వ్యాపారుల అవసరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అనంతరం నిర్మాణంలో ఉన్న ఐసీడీఎస్ భవనం,పార్కింగ్ మరియు షాపింగ్ కాంప్లెక్స్ పనులను మేయర్ క్షుణ్ణంగా పరిశీలించారు. భవన నిర్మాణ నాణ్యత,పార్కింగ్ సౌకర్యాలు, షాపింగ్ కాంప్లెక్స్ రూపకల్పన, విద్యుత్, తాగునీరు,డ్రైనేజీ, పారిశుధ్యం,భద్రతా ప్రమాణాలు, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ పర్యటనలో మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులు,సంబంధిత శాఖల అధికారులు,ప్రజాప్రతినిధులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## నీట్ విద్యార్థి అమరులకు నివాళులు

హుజూరాబాద్ జూలై 25 (వాయిస్ టుడే): దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ పరీక్ష ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంలో తీవ్ర మనస్తాపానికి గురై ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల అమరత్వానికి నివాళిగా హుజూరాబాద్ పట్టణంలో కొవ్వొత్తులతో నివాళి అర్పించి ర్యాలీ నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో 'హుజూరాబాద్ ప్రజా సంఘాల జేఏసీ ' ఆధ్వర్యంలో శనివారం రాత్రి , ప్రజాసంఘాలు, బి ఆర్ఎస్, కాంగ్రెస్,టీజేఎస్ నాయకులు కొవ్వొత్తులు వెలిగించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా నుండి పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా జేఏసీ నాయకులు పెద్దఎత్తున నినాదాలు చేశారు. "విద్యార్థి, యువకుల పోరాట విజయం దేశానికే ఆదర్శం.. రాజ్యాంగాన్ని రక్షించండి.. ఇది అంతం కాదు, మరో పోరాటానికి ఆరంభం మాత్రమే!" అంటూ హోరెత్తించారు.

### కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చారిత్రాత్మక విజయం..

ఈ సందర్భంగా జేఏసీ ప్రతినిధులు మాట్లాడుతూ... దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ప్రజాస్వామ్యబద్ధంగా ధర్నా నిర్వహిస్తున్న విద్యార్థులు, యువకులపై కేంద్ర ప్రభుత్వం పోలీసులతో దాడులు చేయించడాన్ని తీవ్రంగా ఖండించారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న వారిపై మోపిన అక్రమ కేసులను కేంద్ర ప్రభుత్వం తక్షణమే బేషరతుగా ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ఆగ్రహజ్వాలలకు, యువజన ఉద్యమానికి దిగివచ్చి కేంద్ర విద్యాశాఖ మంత్రి చేత రాజీనామా చేయించడం తొలి విజయమని వారు పేర్కొన్నారు. ఇది విద్యార్థి లోకపు తిరుగులేని పోరాటానికి నిదర్శనమని అభివర్ణించారు. అనంతరం జేఏసీ నాయకులు టపాకాయలు కాల్చి తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ నివాళి కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ రాజకీయ పక్షాలైన కాంగ్రెస్, బిఆర్ఎస్ , టీజేఎస్ పార్టీల ముఖ్య నాయకులు, జేఏసీ ప్రతినిధులు, వివిధ ప్రజా సంఘాల బాధ్యులు,పట్టణ మేధావులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భవిష్యత్తులో విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం కలిసికట్టుగా పోరాడతామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.



## విద్యార్థుల ఉద్యమంతో దిగొచ్చిన కేంద్ర ప్రభుత్వం

### కేంద్ర విద్యా శాఖ మంత్రి పదవికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా

### నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాండిల్ ర్యాలీ

కరీంనగర్,జూలై 25(వాయిస్ టుడే): కేంద్ర విద్యా శాఖ మంత్రి తన పదవికి రాజీనామా చేసినప్పటికిని ఆమోదం పొందే వరకు,విద్యార్థుల పెండింగ్ డిమాండ్ల సాధన కోసం ఉద్యమాన్ని కొనసాగిస్తామని, అమరులైన విద్యార్థులను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని,వారి ఆత్మకు శాంతి చేకూరాలని కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ ఆధ్వర్యంలో కరీంనగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేంద్ర రావు,సూడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉట్కూరు నరేందర్ రెడ్డి,ఏఎంసీ చైర్మన్ ఆకుల నరసయ్య, క్యాండిల్స్ తో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల ఉద్యమానికి దిగివచ్చిన కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలు, విద్యార్థుల ప్రజాస్వామ్య ఉద్యమాలకు దిగివచ్చిన ప్రభుత్వం,కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడంతో విద్యార్థుల ఉద్యమాలకు సపోర్టుగా ఉన్న కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ గారు ఉద్యమాన్ని సవాలుగా తీసుకొని నేడు దేశవ్యాప్తంగా కాంగ్రెస్ మరియు ప్రతిపక్షాలు బిజెపి ప్రభుత్వంపై తిరగబడుతున్న సందర్భంలో మోడీ ప్రభుత్వం దిగివచ్చి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడంతో నైతికంగా విద్యార్థుల ఉద్యమం గెలిచిందని, దేశవ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమాలకు మద్దతుగా ఏఐసీసీ, పిసిసి ఇచ్చిన పిలుపుమేరకు రాజీవ్ గాంధీ చౌక్ నుండి మహాత్మా గాంధీ చౌక్ వరకు శాంతియుతంగా క్యాండిల్ ర్యాలీ చేయడం జరిగిందన్నారు. ఈ నిరసన ర్యాలీ కార్యక్రమంలో నాయకులు మల్లికార్జున రాజేందర్, గడ్డం విలాస్ రెడ్డి,మడుపు మోహన్,కర్ర సత్య ప్రసన్న రెడ్డి,కర్ర రాజశేఖర్,పర్వత మల్లేశం, కాంతాల జగన్ రెడ్డి,నునావత్ భాస్కర్ నాయక్,సిహెచ్ బుచ్చిరెడ్డి,సరిల్ల ప్రసాద్,వరాల నర్సింగ్గం,కల్లపెల్లి బాలరాజు, గుండాటి శ్రీనివాస్ రెడ్డి,వంగల విద్యాసాగర్,గడప అజయ్, ముస్తాక్,విక్రం,మూల రవీందర్ రెడ్డి,జల్లోజు శ్రీనివాస్,అబ్దుల్ రెహమాన్,కుంభాల రాజు కుమార్, ఇమ్రాన్,వసీం,కిమ్ పహాద్,ఇమ్రాన్ ఘనీ,అబ్దుల్ బారి,చింతల కిషన్, చర్ల పద్మ,శ్రీరాముల రమేష్, మాదాసు శ్రీనివాస్,రాచర్ల పద్మ, బషీరుద్దీన్,జ్యోతి రెడ్డి,ఎస్ఏ మోసిన్,మాలోతు మహాలక్ష్మి, షహన్షా,మాసూమ్ ఖాన్,అజ్మత్, కుర్ర పోచయ్య,హస్తపురం తిరుమల,కంకణాల అనిల్ కుమార్ గుప్తా,మేకల నరసయ్య,మిరాజ్ దాన్,హర్షద్,ముల్కల కవిత, పోరండ రమేష్,సత్తినేని శ్రీకాంత్, నాగుల సతీష్,తోట అంజయ్య,వీర దేవేందర్,కలీముద్దీన్,ఆది శ్రీనివాస్, కోట శంకర్,ఖదీర్,సుంకరి గణపతి, సామ్రాట్,సుకూర్,కోడూరు రవీందర్ గౌడ్,కిరణ్ రెడ్డి,మామిడి సత్యనారాయణ రెడ్డి,షబానా మహమ్మద్ అనీఫ్,ఎర్ర శ్రీనివాస్, మాజీ అలీ ఖాన్,సరోజ,మూల జయపాల్,ఇర్ఫాన్,పూదరి రాహుల్,పాషా,శిల్ప,కర్రె పావని, స్వప్న శ్రీ,అలువాల కోటి పాల్గొన్నారు.



## కరీమాబాద్‌లో ఘనంగా బీరన్న బోనాలు

వరంగల్ ( వాయిస్ టుడే ) జూలై 25 : వరంగల్ నగరంలోని కరీమాబాద్‌లో కురుమ కులస్తులు శనివారం తమ ఆరాధ్య దైవం అయిన బీరన్న బోనాల వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మాజీ మేయర్ గుండు సుధారాణి కూడ వేడుకల్లో పాల్గొన్నారు. మంత్రి కొండా సురేఖ సంప్రదాయబద్ధంగా బోనాన్ని తలపై ఎత్తుకుని బీరన్నకు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో పోతురాజుల విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి భక్తులను అలరించాయి. సంప్రదాయ వాయిద్యాల నడుమ ఉత్సాహంగా సాగిన బీరన్న బోనాలు గావు క్రతువుతో ప్రారంభమయ్యాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

# మోడీ ప్రభుత్వ అసమర్ధతతోనే పేపర్ లీక్‌లు : మధుయాష్కి గౌడ్

## యువతపై పోలీసులతో అణిచివేత, రాహుల్ గాంధీ పట్ల దురుసు ప్రవర్తనకు నిరసనగా ఎల్బీనగర్లో భారీ బైక్ ర్యాలీ

ఎల్బీనగర్ జులై 25 (వాయిస్ టుడే ): మోడీ ప్రభుత్వ హాయంలో దేశంలో 152 సార్లు పేపర్ లీక్ సంఘటనలు జరిగినా .. ఒక్కరికి శిక్ష పడకపోకపోవడం సిగ్గుచేటని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ పేర్కొన్నారు. నీట్ పేపర్ లీక్ లకు వ్యతిరేకంగా విద్యార్థులు, యువత ఆందోళనలకు మద్దతుగా నిరసన చేపట్టిన రాహుల్ గాంధీ పట్ల దురుసు ప్రవర్తన, అరెస్ట్ ను నిరసిస్తూ మధుయాష్కి నేతృత్వంలో ఎల్బీనగర్ లో భారీ బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. వనస్థలిపురంలోని సుష్మ చౌరస్తా నుంచి వనస్థలిపురం మీదుగా ఎల్బీనగర్లోని అంబేద్కర్- జగ్జీవన్ రామ్ విగ్రహాల వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా మధుయాష్కి మాట్లాడుతూ.. మోడీ ప్రభుత్వ అసమర్ధతతోనే పేపర్ లీక్ లు జరుగుతున్నాయని విమర్శించారు. గతంలో పేపర్ లీక్ సంఘటనల్లో నిందితుల్లో ఉన్నవారికి క్లీన్ చిట్ ఇచ్చి వదిలేసారని విమర్శించారు. పేపర్ లీక్ కు వ్యతిరేకంగా నిరసనలు చేపడుతున్న యువతపై మోడీ ప్రభుత్వం పోలీసులతో క్రూరంగా కొట్టించడమే కాకుండా.. విద్యార్థులపై అసభ్యకరంగా, అమానుషంగా ప్రవర్తించడం దుర్మార్గమన్నారు. నీట్ పేపర్




లీక్ తో 22 లక్షల మంది విద్యార్థులు వారి కుటుంబాలు ఆవేదనకు లోనయ్యాను అని అన్నారు, మనోవేదనతో పలువురు విద్యార్థులు ఆధ్వర్యంలో చేసుకున్నారని ఆ కుటుంబాలకు ఎవరు న్యాయం చేస్తారని ప్రశ్నించారు. విద్యార్థులకు అండగా నిలబడి కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని, రాహుల్ గాంధీ విద్యార్థుల కోసం పార్లమెంటులోనూ, బయట ఉద్యమిస్తున్నారని పేర్కొన్నారు. పార్లమెంటులో రాజ్యసభలో పేపర్ లీక్ లపై చర్చ జరగాలని పట్టుబడుతున్నా.. మోడీ ప్రభుత్వం అడ్డుకుంటుందన్నారు. విద్యార్థుల కుటుంబాలకు న్యాయం జరిగేంతవరకు ఆందోళన ఆగదన్నారు. కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడమే కాకుండా.. చనిపోయిన కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలని, విద్యార్థులపై కేసులు ఉపసంహరించుకోవాల్సిందనని డిమాండ్ చేశారు. తల్లిదండ్రులు తమ కష్టార్జితంతో పిల్లలను చదివిస్తుంటే... పేపర్ లీక్ లతో విద్యార్థుల భవిష్యత్తును మోడీ ప్రభుత్వం నాశనం చేస్తుందని విమర్శించారు. దేశంలో విద్యా వ్యవస్థను కూడా నాశనం చేస్తుందని.. మోడీ ప్రభుత్వ హయంలో దేశంలో లక్షలల పాఠశాలలు మూతపడ్డాయని విమర్శించారు. విద్యార్థుల పక్షాన నిలబడి రాహుల్ గాంధీ , రేవంత్ రెడ్డి పోరాడుతున్నారని.. విద్యార్థులు ఎవరు ఆందోళన చెందవద్దని, కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా యాదవ్ ప్రజ్ఞ హాస్పిటల్ అధినేత కొండోజు శ్రీనివాస్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ గజ్జి భాస్కర్ యాదవ్ , జిహెచ్ఎంసి మాజీ కార్పొరేటర్లు దరిపల్లి రాజశేఖర్ రెడ్డి గ, వజీర్ ప్రకాష్ గౌడ్ , పార్టీ జనరల్ సెక్రెటరీ పృధ్వి చౌదరి , డివిజన్ అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## భైంసాలో ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు

### భారీ శోభయాత్ర

### శోభ యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే)జూలై 25: తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని భైంసా పట్టణంలో వేడుకలు ఘనంగా జరిగాయి. పురాణ బజార్ లోని మార్వాడి భవన్ నుండి ప్రారంభమైన విఠలేశ్వరుని పల్లకి యాత్ర ప్రధాన వీధుల గుండా కొనసాగింది. ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ శోభయాత్రను ప్రారంభించి, శోభయాత్ర పూర్తయ్యే వరకు భజన దిండి లతో కలిసి యాత్రలో ఉన్నారు. చిన్నారులు విఠల్ రుక్మిణి భక్త తుకారం వేషధారణలో ప్రత్యేక ఆకర్షణ గా నిలిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ మాట్లాడుతూ వార్కరి సాంప్రదాయం ప్రపంచంలోనే చాలా గొప్పదని, ఆధ్యాత్మిక మార్గంతో ఐక్యత భావం పెంపోందడం తో పాటు సన్మార్గం వైపు పయనించగలుగుతామన్నారు. శోభాయాత్రలో భక్తులకు ప్రతి ఇంట స్వాగతం పలికారు. మహిళలు సైతం పెద్ద మొత్తంలో పాల్గొన్నారు. విఠలరుక్మిణి నామస్మరణ తో ఆ ప్రాంతం మారు మ్రోగింది. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమొల్ల దత్తాత్రి, కౌన్సిలర్లు, ప్రముఖులు, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా రేగట్టి రవీందర్ రెడ్డి



వేములపల్లి జూలై 25 (వాయిస్ టుడే): నల్గొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గం వేములపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా మండల కేంద్రంనకు చెందిన రేగట్టి రవీందర్ రెడ్డిని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పున్నకైలాస నేత శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. రాబోయే ఎన్నికలలో మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుటకు కృషి చేస్తానని అన్నారు. తన ఎంపికకు సహకరించిన మిర్యాల గూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## యువత పోరాటానికి న్యాయం దక్కింది

### ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ సయ్యద్ హైదర్




నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) జూలై 25: (నీట్) పరీక్షా పత్రాల లీకేజీ వ్యవహారంలో దేశవ్యాప్తంగా సాగిన సుదీర్ఘ పోరాటానికి, యువత ఆక్రోశానికి ఎట్టకేలకు న్యాయం జరిగింది. నీట్ స్కామ్‌కు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయడం, విద్యార్థుల పోరాటానికి లభించిన చారిత్రాత్మక విజయం. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ సయ్యద్ హైదర్ ఒక పత్రికా ప్రకటనను విడుదల చేశారు.

సయ్యద్ హైదర్ మాట్లాడుతూ.. ఇది కేవలం ఒక మంత్రి రాజీనామా మాత్రమే కాదు, దేశంలో రాత్రింబవళ్లు కష్టపడి చదివే లక్షలాది మంది విద్యార్థుల, యువతీ యువకుల గళానికి దక్కిన గొప్ప విజయం. నీట్ పరీక్షల నిర్వహణలో జరిగిన అక్రమాలు, ప్రశ్నాపత్రాల లీకేజీ వల్ల ఎంతో మంది భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడింది. ఈ అన్యాయానికి వ్యతిరేకంగా రోడ్లపైకి వచ్చి పోరాడిన విద్యార్థులకు, యువతకు, వారి వెన్నంటి నిలిచిన తల్లిదండ్రులకు, ప్రజాసంఘాలకు మరియు సమగ్ర విచారణ కోసం నిలబడిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు మరియు అభినందనలు తెలుపుతున్నాను. భవిష్యత్తులో ఏ ఒక్క విద్యార్థి కష్టానికి కూడా ఇటువంటి అన్యాయం జరగకుండా, దేశంలో పరీక్షల నిర్వహణ వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ డిమాండ్ చేస్తోంది.

## ఏకలవ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ

### ఎరుకల సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమం



భైంసా (వాయిస్ టుడే) జూలై 25 : ఆదివాసి ఆత్మగౌరవానికి, గురుభక్తికి, పట్టుదలకు ప్రతీక అయిన వీర ఏకలవ్య జయంతి వేడుకలను ఎరుకల సంఘం ఆధ్వర్యంలో భైంసా పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భైంసా పట్టణ మున్సిపల్ చైర్మన్ తుమొల్ల దత్తాత్రి మరియు వివిధ వార్డుల కౌన్సిలర్లు చెర్ల సుభాష్,తాలోడ్ శ్రీనివాస్, పుర ప్రముఖులు ముఖ్య అతిథులుగా పాల్గొని, ఏకలవ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగ జనసేన పార్టీ నిర్మల్ జిల్లా నాయకులు సుంకేట మహేష్ బాబు మాట్లాడుతూ, ఏకలవ్యుడు గురువు లేకుండానే తన కృషితో విలువిద్యలో సాధించిన తీరు నేటి యువతకు ఆదర్శమని తెలిపారు. కుల, మతాలకు అతీతంగా విద్యను అభ్యసించి సమాజంలో ఉన్నత స్థానానికి ఎదగాలని యువతకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు, పెద్దలు, యువకులు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డీజీపీ కార్యాలయం నుంచి గోదావరి పుష్కరాలు - 2027





### భద్రతా ఏర్పాట్లపై రాష్ట్ర స్థాయి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం

### వాచ్ టవర్లు, కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్, సీసీటీవీలతో పకడ్బందీ భద్రతకు ఆదేశాలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) జూలై 25: గోదావరి పుష్కరాలు--2027 సందర్భంగా భక్తులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేందుకు చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లపై డీజీపీ కార్యాలయం నుంచి ఏడీజీపీ (లా అండ్ ఆర్డర్) శ్రీ మహేష్ మురళీధర్ భగవత్, ఐపీఎస్ రాష్ట్రంలోని పుష్కర జిల్లాల పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ పాల్గొన్నారు. సమీక్ష సందర్భంగా పుష్కర ఘాట్‌ల వద్ద వాచ్ టవర్లు, కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లు, సీసీటీవీ నిఘా వ్యవస్థలు, డ్రోన్ సర్వైలెన్స్, ట్రాఫిక్ నిర్వహణ, అత్యవసర స్పందన బృందాలు వంటి భద్రతా ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని ఏడీజీపీ ఆదేశించారు. అలాగే నిర్మల్ జిల్లాలోని బాసర, సోన్, సావర్గాం ప్రాంతాల్లో భక్తుల రద్దీకి అనుగుణంగా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో భైంసా అదనపు ఎస్పీ సాయి కిరణ్, ఐపీఎస్, ఇన్‌స్పెక్టర్లు ప్రవీణ్, కృష్ణ సత్యనారాయణ, దీపక్, రవీందర్, ఆర్ఐ రామ్‌నిరంజన్, సబ్ ఇన్‌స్పెక్టర్లు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## వారం రోజుల్లోగా భగత్ నగర్ దొంగలను పట్టుకోవాలి

### కరీంనగర్‌లో శాంతిభద్రతల వైఫల్యంపై మాజీ మంత్రి గంగుల కమలాకర్ తీవ్ర ఆగ్రహం

కరీంనగర్,జూలై 25(వాయిస్ టుడే): నగరంలో శాంతిభద్రతలు మరుగునపడ్డాయని,వరుస దోపిడీలు జరుగుతున్నా పోలీసులు పట్టించుకోకపోవడం వారి చేతగానితనానికి నిదర్శనమని మాజీ మంత్రి,స్థానిక శాసనసభ్యులు గంగుల కమలాకర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నగరంలోని భగత్ నగర్ చౌరస్తాలో ఇటీవల దోపిడీకి గురైన మున్నాభాయ్ కుటుంబాన్ని ఆయన శనివారం పరామర్శించారు. బాధితులను వివరాలు అడిగి తెలుసుకున్న అనంతరం పోలీసుల వైఫల్యంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.జూన్ నెలలోనే తమ కారు చోరీకి గురైందని పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని బాధితులు ఎమ్మెల్యే గంగుల ఎదుట వాపోయారు.అప్పుడే స్పందించి కారు దొంగలను గుర్తించి ఉంటే, ఇప్పుడు ఈ భారీ దోపిడీ జరిగేది కాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.కారు ఎత్తుకెళ్లిన దుండగులే పథకం ప్రకారం ఇంటికి వచ్చి, కుటుంబ సభ్యులపై దాడి చేసి సుమారు 62 తులాల బంగారం, రూ. 25 లక్షల నగదు ఎత్తుకెళ్లినట్లు తెలిపారు.బాధితులు అనుమానిస్తున్న వ్యక్తుల సీసీటీవీ ఫుటేజీ ఫోటోలను అందించినప్పటికీ పోలీసులు నిందితులను పట్టుకోవడంలో విఫలమయ్యారని గంగుల విమర్శించారు.తాను పుట్టి పెరిగిన కరీంనగర్‌లో ఏనాడూ ఇలాంటి దుర్ఘటనలు చూడలేదని గంగుల కమలాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. నేడు కరీంనగర్ నగరం దోపిడీ దొంగలకు అడ్డాగా మారిందని, దేశవ్యాప్తంగా దొంగల దృష్టి ఈ నగరంపై పడిందంటే అది పూర్తిగా పోలీసుల వైఫల్యమేనని స్పష్టం చేశారు.గతంలో పీఎంజే జ్యువెలర్స్‌లో పట్టపగలే తుపాకులతో వచ్చి దోపిడీ చేసిన నిందితులను పట్టుకోవడంలో అలసత్వం ప్రదర్శించారని, ఇప్పటివరకు సొత్తు రికవరీ చేయకపోవడం దారుణమని పేర్కొన్నారు.డ్రంక్ అండ్ డ్రైవ్,వాహనాల తనిఖీలపై ఉన్న శ్రద్ధ ప్రజల ప్రాణాలను,ఆస్తులను కాపాడే దొంగల ఏరివేతపై పోలీసులకు ఉండట్లేదని విమర్శించారు.గతంలో ఎన్నడూ లేనివిధంగా వినాయక మండపాల ఏర్పాటును అడ్డుకోవడం,విగ్రహాలు ఎత్తుకెళ్లిన నిందితులను పట్టుకోలేకపోవడం లాంటి ఘటనలు కేవలం కరీంనగర్ పోలీసులకే చెల్లాయన్నారు. గతంలో కరీంనగర్ సేఫ్ నగరంగా ఉండేదని,అర్ధరాత్రి వేళల్లోనూ మహిళలు స్వేచ్ఛగా తిరిగే వాతావరణం ఉండేదని,కానీ నేడు బయటకు రావాలంటేనే భయపడే పరిస్థితులు నెలకొన్నాయని ఆరోపించారు.దొంగలను వారం రోజుల్లోగా పట్టుకోవాలని, లేనిపక్షంలో సీపీ కార్యాలయం ముందే ధర్నా చేపడతామని హెచ్చరించారు.ఈ ఘటన పై కరీంనగర్ టౌన్ ఏసీపీకి ఫోన్ చేసి కేసు పురోగతిని అడిగి తెలుసుకున్నారు.భయాందోళనలో ఉన్న బాధిత కుటుంబానికి పోలీస్ శాఖ తక్షణమే తగిన రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నగర మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్,బీఆర్ఎస్ నగర శాఖ అధ్యక్షులు చల్ల హరిశంకర్, కార్పొరేటర్లు గుగ్గిళ్ళ జయశ్రీ శ్రీనివాస్,నాయకులు సుంకిశాల సంపత్ రావు,నేతి రవి వర్మ, మిడిదొడ్డి నవీన్,జి.పి.స్వామి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చారిత్రాత్మక విజయం

### విద్యార్థి, యువజన ఉద్యమానికి వెంకట్ అభినందనలు

భద్రాచలం, జూలై 25 : దేశవ్యాప్తంగా అగ్నిజ్వాలలా ఎగిసిపడిన విద్యార్థి, యువజన ఐక్య పోరాటానికి మోదీ ప్రభుత్వం దిగిరాక తప్పలేదని అఖిల భారత వ్యవసాయ కార్మికుల యూనియన్ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ స్పష్టం చేశారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం నిరంకుశ పాలనపై విద్యార్థి లోకం సాధించిన తిరుగులేని చారిత్రాత్మక విజయమని ఆయన పేర్కొన్నారు. దేశ భవిష్యత్తు కోసం మోదీ మెడలు వంచిన విద్యార్థి, యువజన పోరాట శ్రేణులకు విప్లవాత్మక అభినందనలు తెలిపారు. ఇది సాదాసీదా విజయం కాదని అన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతులు, వ్యవసాయ కార్మికులు, కౌలుదారులు సుదీర్ఘ పోరాటంతో మోదీ సర్కార్ మెడలు వంచి నల్ల వ్యవసాయ చట్టాలను రద్దు చేయించి చరిత్ర సృష్టించిందని తెలిపారు. దేశ భవిష్యత్తుకు మూలధారమైన విద్యార్థులు, యువకులు తమ మిలిటెంట్ ఐక్యతతో కేంద్ర విద్యాశాఖ మంత్రినే గద్దె దించారనీ వెంకట్ అన్నారు. విద్యార్థి శక్తి ముందు ప్రభుత్వ నిరంకుశత్వం లొంగాల్సిందే అనడానికి ఈ పోరాటం నిదర్శనం అని వెంకట్ అన్నారు. లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో, భవిష్యత్తుతో ఆడుకున్న కార్పొరేట్-కాషాయ కూటమికి ఈ విజయం ఒక బలమైన చెంపపెట్టు అని తెలిపారు. ఈ సువర్ణాక్షర విజయం దేశవ్యాప్తంగా పోరాట శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపిందని అన్నారు. విద్యను ప్రైవేటీకరించే, విద్యా వ్యవస్థను కాషాయమయం చేసే నూతన విద్యా విధానాన్ని పూర్తిగా రద్దు చేసే వరకు విశ్రమించేది లేదని విద్యార్థి లోకం పిలుపు ఇవ్వటం అభినందనీయమని అన్నారు. ఒక మంత్రి రాజీనామాతో ఈ పోరాటం ముగిసిపోలేదని, ఎంటియే రద్దు, ఎన్ఈపి-2020 ఉపసంహరణే లక్ష్యంగా విద్యార్థి, యువజన, కార్మిక, వ్యవసాయ కార్మిక శక్తులను ఏకం చేసి, ఈ పోరాటాన్ని మరింత తీవ్రతరం చేస్తామని తమ వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ జనరల్ కౌన్సిల్ పిలుపునిస్తున్నట్లు వెంకట్ తెలిపారు.



RNI No: TGTEL/25/A2649 VOICE OF PRAJALU
వాయిస్ ఆఫ్ ప్రజలు
ప్రజల గొంతుక - నిజం కోసం..
హైదరాబాద్
ఆదివారం 26 జూలై 2026



## సోన్‌లో ఓటర్ నమోదుపై శ్రీహరి రావు సూచనలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే)జూలై 25: నిర్మల్ జిల్లా సోన్ మండల కేంద్రంలో నిర్మల్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కూచాడి శ్రీహర్రావు సోన్ మండల కేంద్రంలో నిర్వహించిన. బి ఎల్ ఎస్. బి ఎల్ ఎ లా సామాన్య సమావేశంలో పాల్గొన్నారు. ఆగస్టు మూడు లోపు అర్హులైన ప్రతి ఓటర్లు ను నమోదు చేసి సవరణలు ఆన్లైన్ ప్రక్రియ ను 100% పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సోమా భీమారెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు మండల ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు సోనీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహినుద్దీ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాజుల రవి గుర్రం రాము జగన్ లింగన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారుద.




## సోన్ మండల కేంద్రంలో జలసిరి కార్యక్రమంలో పాల్గొన్నారు జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) జూలై25: నిర్మల్ జిల్లా శివం మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన ,జలసరి, కార్యక్రమంలో జిల్లా అదన కలెక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఎల్ నీ నో ప్రభావంతో తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులు నీటి వినియోగం తక్కువగా ఉంటే ప్రత్యమ్నాయ పంటలు సాగు చేయాలని సూచించారు. కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు పొలాల్లో పంట కుంటలు వంటి నీటి విలువ నిర్మాణాల ను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణ ప్రసాద్ రెడ్డి ఉప సర్పంచ్ రాజేశ్వర్ సెక్రెటరీ మరియు సిబ్బంది పాల్గొన్నారు



## నాగార్జునసాగర్‌లో ఘనంగా తొలి ఏకాదశి పర్వదిన వేడుకలు

**పోటెత్తిన భక్తజనం.... కృష్ణా నదిలో పవిత్ర పుణ్య స్థానాలు...**

**సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు....**

నాగార్జున సాగర్, జూలై, 25: (వాయిస్ టుడే) : తొలి ఏకాదశి పర్వదిన వేడుకలను ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. తొలి ఏకాదశి పర్వదినం శనివారం నాడు రావడంతో సాగర్ చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో సాగర్ కు చేరుకొని కృష్ణా నదిలో పుణ్య స్నానాలు ఆచరించి దేవాలయాలలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాగర్ లోని కృష్ణా నది తీరాన ఉన్న దేవాలయాలు చుట్టుపక్కల ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో కిటకిటలాడాయి. సాగర్ చుట్టుపక్కల ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు రావడంతో సాగర్లో వాహనాల రద్దీ పెరగడంతో సాగర్ పోలీసులు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకున్నారు. హిల్ కాలనీలోని రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయంలో తొలి ఏకాదశి సందర్భంగా 300 మందికి పైగా దంపతులు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలలో పాల్గొన్నారు. భక్తుల సౌకర్యార్థం దేవాలయంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వాహకులు ఏర్పాటు చేశారు. తొలి ఏకాదశి సందర్భంగా రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ మంచికంటి కిషోర్ బాబు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా స్థానిక ఎస్ఐ సతీష్ ముఖ్య అతిథిగా హాజరైనారు. నాగార్జునసాగర్ జలాశయంలో నీటిమట్టం తక్కువగా ఉండడంతో భక్తులు స్నానాలు చేయడానికి తీవ్ర ఇబ్బందులకు గురైనారు. కృష్ణా నది తీరాన నదిలో లోతైన ప్రాంతంలో స్నానాలకు భక్తులు వెళ్లకుండా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సాగర్ పోలీసులు బందోబస్తు చర్యలను నిర్వహించారు. ఏకాదశి సందర్భంగా అధిక సంఖ్యలో చుట్టుపక్కల ప్రాంతాల నుండి ప్రజలు సాగర్ కి రావడంతో సాగర్ లోని పర్యటక ప్రాంతాలైన బుద్ధవనం, లాంచి స్టేషన్, ప్రధాన జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం, కొత్త బ్రిడ్జి వద్ద సందడి నెలకొంది.

## నందికొండ మున్సిపాలిటీ పరిధిలో వీధి కుక్కల పట్టివేత

నాగార్జునసాగర్ జులై 25 వాయిస్ టుడే: నందికొండ మున్సిపాలిటీ పరిధిలో వీధి కుక్కల బెడదను నివారించేందుకు మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రత్యేక పట్టివేత చర్యలు మొదలుపెట్టారు ప్రజారక్షణ మరియు కాలనీవాసుల భద్రతే ధ్యేయంగా కుక్కల పట్టివేత కార్యక్రమం నిర్వహిస్తున్నామని నందికొండ మున్సిపల్ కమిషనర్ సిహెచ్ సైదులు తెలిపారు, నందికొండ మున్సిపాలిటీ పరిధిలో పలు వార్డులలో వీధి కుక్కల సంచారం ఎక్కువై ప్రజలు, పిల్లలు భయాందోళన చెందుతున్న నేపథ్యంలో నందికొండ మున్సిపల్ చైర్ పర్సన్ స్వర్ణ మానస, వైస్ చైర్మన్ రాజా ప్రసాద్, మరియు వార్డు కౌన్సిలర్ల సమిష్టి నిర్ణయంతో కుక్కల పట్టివేత కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు, కుక్కలను సురక్షితంగా పట్టుకోవడానికి నిపుణులైన బృందాలను రప్పించి మున్సిపల్ సిబ్బందితో కలిసి చర్యలు చేపడుతున్నామని ఆయన తెలిపారు పట్టుకున్న కుక్కలను జంతు సంరక్షణ నిబంధనల ప్రకారం శస్త్ర చికిత్సలు, వ్యాక్సిన్ల కోసం తరలిస్తున్నామని తెలిపారు. నందికొండ మున్సిపాలిటీ కార్యవర్గం తీసుకున్న ఈ నిర్ణయం పై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు అలాగే విద్యార్థులు వృద్ధులు సంచరించే ప్రదేశాలలో కుక్కల వల్ల ప్రమాదాలు జరగకుండా అధికారులు ముమ్మరంగా ఈ డ్రైవ్ నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు.

## నగరంలో యువకుడి దారుణ హత్య!

హనుమకొండ జిల్లా, జులై 25(వాయిస్ టుడే): వరంగల్ నగర నడిబొడ్డున శనివారం సాయంత్రం యువకుడి హత్య సంచలనం సృష్టించింది. నగరంలోని ఉర్సు గుట్ట ప్రాంతంలో గల ఆకుతోట కన్వెన్షన్ హాల్ సమీపంలో అనిల్ అనే యువకుడిని కొంతమంది యువకులు అతి దారుణంగా హత్యచేశారు. యువకుడి శరీరంపై కత్తిపోటు గాయాలు ఉండడంతో హత్య చేసినట్టు స్థానికులు నిర్ధారించారు. విషయం తెలుసుకున్న మిల్స్ కాలనీ పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించి దాడికి సంబంధించిన ఆధారాలు సేకరించారు. మృతుడి కుటుంబీకులు ఘటనాస్థలికి చేరుకుని హత్యచేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా హత్యకు పాల్పడిన నిందితులు పోలీసుల అదుపులో ఉన్నట్టు స్థానికంగా వినికిడి జరుగుతుంది.

**పాతకక్షలే హత్యకు కారణమా?**

అనిల్ హత్యకు పాతకక్షలే కారణం అని తెలుస్తుంది. గతంలో అనిల్ కొంతమంది యువకులతో గొడవలు పెట్టుకున్నాడని స్థానికులు అనుకుంటున్నారు. ఆ గొడవల నేపథ్యంలో కొంతమంది జైలుకు కూడా వెళ్లారు. అలా జైలు నుండి వచ్చినవారే ఈ హత్యచేసి ఉండవచ్చు అని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా నగరంలో రోజు రోజుకు పెరుగుతున్న హత్యల పరంపర పోలీసులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలి

**– ఖాళీ ఉద్యోగాలన్నీ భర్తీ చేయాలి: ఎంపీ వద్దిరాజు రవిచంద్ర**



కొత్తగూడెం, జూలై 25 (వాయిస్ టుడే):రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు బకాయిపడిన 11,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని, అలాగే రాష్ట్రంలోని ఖాళీగా ఉన్న అన్ని ప్రభుత్వ ఉద్యోగాలను తక్షణమే భర్తీ చేయాలని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రడిమాండ్ చేశారు. తెలంగాణ గ్రాడ్యుయేట్స్ ఫోరం ఆధ్వర్యంలో శనివారం కొత్తగూడెంలోని కమ్మ సంఘం భవనంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశానికి బీఆర్ఎస్ నాయకుడు ఏనుగుల రాకేష్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, విద్యార్థులు, నిరుద్యోగ యువత న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కారణంగా కళాశాలలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌ల బకాయిలు కూడా పెరిగిపోతున్నాయని అన్నారు. ఖాళీ ఉద్యోగాల భర్తీ కోసం యువత పోరాటం చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యార్థి, యువజన వ్యతిరేక విధానాలను ఆయన తప్పుబట్టారు. నీట్ ప్రశ్నాపత్రం లీక్ ఘటనపై దేశవ్యాప్తంగా విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం స్పందించాల్సి వచ్చిందని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సి వచ్చిందని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై కూడా ఆయన విమర్శలు గుప్పించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు కాలేదని, విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, కార్మికులు, రైతుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని అన్నారు. గోదావరి జలాలను సద్వినియోగం చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. విద్యార్థుల ఫీజు బకాయిలను విడతల వారీగా అయినా వెంటనే చెల్లించాలని, లేనిపక్షంలో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత చెల్లిస్తామని ఎంపీ వద్దిరాజు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగల రాజేందర్, మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ కాపు సీతామహాలక్ష్మి, మాజీ వైస్ ఛైర్మన్ వేల్పుల దామోదర్, మాజీ ఎంపీపీ బాదావత్ శాంతి, నాయకులు దళ్ సింగ్ నాయక్, లక్కినేని సురేందర్, రంగనాథ్, తొగరు రాజశేఖర్, మల్హోత్రా సాగర్, లావుడ్య సత్యనారాయణ, రాజు గౌడ్, అనుదీప్, నవతన్, వగ్గెల పూజ, జగడం కిరణ్, రమాకాంత్, కన్నిలలిలితో పాటు పలు విద్యార్థి, యువజన, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## నీట్ పేపర్ విద్యార్థుల ఆత్మబలిదానాలకు నివాళిగా నిర్మల్‌లో భారీ కొవ్వొత్తుల ర్యాలీ

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే)జూలై 25: అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏ ఐ సి సి), తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ( టీ పి సి సి ), నిర్మల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు విద్యార్థుల ఆత్మబలిదానాలకు నివాళిగా, నీట్ పేపర్ లీకేజీ ఘటనను, అలాగే విద్యార్థులపై జరిగిన పోలీసుల దాడిని నిరసిస్తూ ఈరోజు నిర్మల్ పట్టణంలో భారీ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. వివేకానంద చౌక్ (మయూరి హోటల్) నుండి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చౌక్ వరకు సాగిన ఈ ర్యాలీలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కూచాడి శ్రీహరి రావు మాట్లాడుతూ, నీట్ పేపర్ లీకేజీతో దేశవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని, విద్యార్థుల ఆత్మబలిదానాలకు కేంద్ర ప్రభుత్వ వైఫల్యమే కారణమని ఆరోపించారు. విద్యార్థులకు సంఘీభావంగా నిరసన తెలిపిన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై పోలీసులు వ్యవహరించిన తీరును ఆయన తీవ్రంగా ఖండించారు. నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం విద్యార్థుల పోరాటానికి, కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా చేపట్టిన ఉద్యమానికి లభించిన విజయమని పేర్కొన్నారు. ఈ ర్యాలీలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసనకు సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీం రెడ్డి,నిర్మల్ మున్సిపల్ వైస్ ఛైర్మన్ అప్పాల గణేశ్ నిర్మల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అర్జుమంద్ అలీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, విద్యార్థులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసనకు సంఘీభావం తెలిపారు.

## కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా కాంగ్రెస్ పార్టీ విజయమే

**ముదిగొండ మండల ముస్లిం మైనారిటీ సెల్ మాజీ అధ్యక్షుడు**
**పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అనుచరుడు సయ్యద్ రఫీ**



ముదిగొండ మండలం జూలై 25 (వాయిస్ టుడే) : గత వారం రోజులు గా నీట్ పేపర్ లీకేజ్ వ్యవహారం పై అటు విద్యార్థులు,ఇటు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పోరాటం ఫలితంగా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారన్నారు సయ్యద్ రఫీ.ఢీల్లీలో మొదలైన ఉద్యమం దేశ వ్యాప్తంగా నిరసనలకు కారణం అయిందని ఆయన చెప్పారు.నీట్ పేపర్ లీకేజ్ వ్యవహారంలో ఢీల్లీలో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ కేంద్రం లో అధికారంలో ఉన్న బీజేపీ తీరుపై ధర్నా చేపడితే వారిని అరెస్టు చేశారని ఆయన మండిపడ్డారు.దీనిపై దేశ వ్యాప్తంగా ధర్నాలు, నిరసనలు వెల్లువెత్తాయని ఆయన అన్నారు.దీంతో కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున చేపట్టిన ఆందోళనల కారణం గా కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయడం జరిగిందని తెలిపారు.

## చట్టం ఎవరికి చుట్టం కాదు

**ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి కాసరగడ్డ దీప**



హుజూర్ నగర్: జూలై, 25, (వాయిస్ టుడే ప్రతినిధి) నేరానికి పాల్పడిన వారు ఎంతటి వారైనా చట్ట ప్రకారం శిక్షార్హులేనని చట్టం ఎవరికి చుట్టము కాదని ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి కాసరగడ్డ దీప అన్నారు.హుజూర్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక చట్టాన్ని రూపొందించినప్పుడు అందులో పౌరుల హక్కులు విధుల గురించి పేర్కొనబడుతుందని ఆ చట్టంలో ఉండే అన్ని విషయాలు పౌరులకు తెలిసినట్లుగానే భావించాలని కూడా చట్టంలో పొందుపరచబడి ఉంటుందని అందువల్ల ఇది నేరం అని తెలియక తాము తప్పు చేశాము అంటే చట్టం మౌనంగా ఉండజాలదన్నారు. విద్యార్థినీ విద్యార్థులు డ్రగ్స్ వినియోగానికి డ్రగ్స్ ను కలిగి ఉండటానికి దూరంగా ఉండాలని అలాగే సాంకేతికతను సన్మార్గానికి వినియోగించాలి తప్ప చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు వినియోగించినట్లయితే శిక్షించబడతారన్నారు. మైనర్ బాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడితే యావజ్జీవ కారాగార శిక్ష మరియు మరణ శిక్ష సైతం విధించే అవకాశం ఉన్న పోక్సో, నిర్భయ లాంటి కఠిన చట్టాలు అమలులో ఉన్నాయని అందువల్ల విద్యార్థులు నేర ప్రవృత్తికి దూరంగా ఉండాలని ఆమె సూచించారు. ఒక లక్ష్యాన్ని ఎంచుకొని దాన్ని చేరుకోవడానికి కష్టపడి చదివి లక్ష్యాన్ని సాధించాలని విద్యార్థులకు ఆమె సూచించారు. యువత మత్తుకు బానిసైతే జీవితం చిత్తవుతుందని ఆమె విద్యార్థులను హెచ్చరించారు. కళాశాలలలో, విద్యా సంస్థలలో ర్యాగింగ్ కు పాల్పడిన వారికి 3 సంవత్సరముల జైలు శిక్షతోపాటు జరిమానా కూడా విధించే అవకాశం ఉందని అందువల్ల ఏ ఒక్కరు ర్యాగింగ్ కు పాల్పడ వద్దని ఆమె విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ హనుమాన్ నాయక్ కళాశాల ప్రిన్సిపల్ సోమపంగు రామారావు, బార్ అసోసియేషన్ కార్యదర్శి ఆర్ వి రమణారెడ్డి, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, నాగేష్ రాథోడ్, కుక్కడపు సైదులు, సైదా హుస్సేన్, ఉదారి యాదగిరి, శంకర్ నాయక్, శివకృష్ణ యాదవ్, గోపీనాథ్, మహిళా న్యాయవాదులు తెప్పని శ్రీలక్ష్మి, జుట్టుకొండ సంధ్య, న్యాయశాఖ సిబ్బంది అనిత, సుశీల, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు. కాగా తమ కళాశాల డ్రగ్స్ రహిత కళాశాల అంటూ రూపొందించిన పోస్టర్ ను న్యాయమూర్తి చేత ఆవిష్కరింపజేశారు.

## మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా గుండు నరేందర్



మిర్యాలగూడ జులై 25 (వాయిస్ టుడే ): మిర్యాలగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నరేందర్ నియామకం చేసినట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు పున్నకైలాష్ నేత శనివారం ఉత్తర్వులు జారీ చేశారు ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ మిర్యాల గూడ మండలంలో పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు తన నియమకానికి సహకరించిన జిల్లా సీనియర్ నాయకులు కుందూరు జానారెడ్డి జిల్లా మంత్రులు కోమటి రెడ్డి వెంక ట్ రెడ్డి ఉత్తంకుమార్ రెడ్డి నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లకు కృతజ్ఞతలు తెలిపారు

# తెలంగాణలో జనసేన బలోపేతానికి నడుం బిగిద్దాం: తాళ్లూరి రామ్



చేవెళ్ల, జూలై 26 (వాయిస్ టుడే న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో జనసేన పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త నడుం బిగించాలని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లూరి రామ్ పిలుపునిచ్చారు. పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆదేశాలను కర్తవ్యంగా భావించి తెలంగాణలో పార్టీ విస్తరణకు కృషి చేయాలని ఆయన అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ కార్యకర్తల ఆత్మీయ సమావేశం శనివారం చేవెళ్లలోని ఏఎంఆర్ గార్డెన్‌లో నాయకులు చిరాగ్ ప్రజీత్ గౌడ్, తనూజా రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తాళ్లూరి రామ్ మాట్లాడుతూ, పవన్ కళ్యాణ్‌కు తెలంగాణపై ప్రత్యేక మక్కువ ఉందని, ఆయన సినిమాల్లోనూ తెలంగాణ భావన ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రజా సమస్యలపై స్పందిస్తూ వాటి పరిష్కారానికి పవన్ కళ్యాణ్ ఎప్పటికప్పుడు కృషి చేస్తున్నారని తెలిపారు.

పార్టీలో వేలాది మంది 'సాధక్'లు, లక్షలాది మంది 'ఉద్యమి'లు జనసేనకు మూలస్తంభాలుగా నిలుస్తున్నారని అన్నారు. 2014 నుంచి పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తున్న కార్యకర్తలను ఈ సందర్భంగా సన్మానించారు. నాలుగేళ్ల క్రితం మొయినాబాద్‌లో జరిగిన సభలో యువత రాజకీయాల్లోకి రావాలని పవన్ కళ్యాణ్ ఇచ్చిన పిలుపు ఫలిస్తోందని, ఆ సభలో పార్టీలో చేరిన ప్రజీత్ గౌడ్ నేడు నాయకుడిగా ఎదగడం అందుకు నిదర్శనమని తాళ్లూరి రామ్ పేర్కొన్నారు. వీరమహిళగా పార్టీలో చేరిన తనూజా రెడ్డి కూడా ప్రజా సమస్యలపై అధ్యయనం చేస్తూ నాయకురాలిగా ఎదుగుతున్నారని ప్రశంసించారు. జనసేన ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించిన పవన్ కళ్యాణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. జనసేన ప్రచార కార్యదర్శి సాగర్ ఆర్.కె. నాయుడు మాట్లాడుతూ, పవన్ కళ్యాణ్ ఒక్కరిగా ప్రారంభమైన జనసేన నేడు కోట్లాది మంది కార్యకర్తలకు స్ఫూర్తిగా నిలిచిందన్నారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి జనసేనను ఆశ్రయిస్తున్నారని తెలిపారు. 2014 నుంచి పార్టీ జెండాను మోస్తున్న కార్యకర్తలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మచ్చా సుధాకర్, ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్, దామోదర్ రెడ్డి, మేకల సతీష్ రెడ్డి, అల్లాడి తనీష్, మీసాల శ్రీనివాసరావు, గడల శ్రీనివాసరావు, పొన్నూరు శిరీష, మిరియాల రామకృష్ణ, సురేష్ రెడ్డి, ఫరీద్, విజయ్, గుడిబండ రవి, జాగీర్దర్ (కర్ణాటక), ప్రేమ్ గాంధీ, ప్రభావతి, ఆకుల శ్రీకాంత్, సంతోష్ నాయక్, మహేష్, గోపాలకృష్ణ, రాము యాదవ్ తదితరులు పాల్గొన్నారు. సమావేశం సందర్భంగా పలువురు స్థానిక యువకులు జనసేన పార్టీలో చేరారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**